# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 7-05-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:64 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## ఈమె ఎవరో అనుకునేరు...

ఒకప్పటి అందాల నటి, ప్రస్తుత బీజేపీ నేత కుష్బూ సోషల్ మీడియాలో మళ్లీ యాక్టివ్ అయ్యారు. ఇటీవల ఆమె ఎక్స్ అకౌంట్ ను హ్యాక్ చేయగా, కొన్నాళ్ల పాటు సామాజిక మాధ్యమానికి దూరం అయ్యారు. ఇటీవల ఆ అకౌంట్ ను పునరుద్ధరించడంతో కుష్బూ మళ్లీ అభిమానులకు అందుబాటులోకి వచ్చారు. తాజాగా, తన అల్ట్రా స్లిమ్ లుక్ తో

## భద్రతపై ప్రధాని మోదీ ఉన్నతస్థాయి సమీక్ష..

- పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ప్రస్తుత భద్రతా పరిస్థితులపై చర్చ
- మే 7న దేశవ్యాప్తంగా 259 ప్రాంతాల్లో మాక్‌డ్రిల్ నిర్వహణకు కేంద్ర హోంశాఖ ఆదేశం
- దేశ భద్రతాంశాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక దృష్టి



ప్రధాని మోదీ, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ మధ్య 48 గంటల్లో రెండుసార్లు భేటీ

న్యూఢీల్లీ,మే6,(నిజం చెపుతాం) పహల్గామ్ ఉగ్రవాద దాడి అనంతరం నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, దేశ భద్రతాంశాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక దృష్టి సారించారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోవల్‌తో నేడు సమావేశమై తాజా పరిణామాలపై చర్చించారు. కేవలం 48 గంటల వ్యవధిలో వీరిద్దరూ భేటీ కావడం ఇది రెండోసారి కావడం గమనార్హం. ఈ చర్చలు దేశ భద్రతకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను స్పష్టం చేస్తున్నాయి.పహల్గామ్ దాడికి ప్రతిస్పందనగా భారత్ కఠిన చర్యలు తీసుకుంటుందన్న సంకేతాల మధ్య ఈ సమావేశాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.మరోవైపు, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను అప్రమత్తం చేసేందుకు కేంద్ర హోంశాఖ కూడా చురుగ్గా వ్యవహరిస్తోంది. బుధవారం (మే 7న) దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మాక్‌డ్రిల్స్ నిర్వహించాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. పౌరుల స్వీయరక్షణ, అత్యవసర సమయాల్లో స్పందించాల్సిన తీరుపై అవగాహన కల్పించడమే ఈ మాక్‌డ్రిల్స్ ప్రధాన ఉద్దేశమని హోంశాఖ వర్గాలు తెలిపాయి. అధికారులు, సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, వాలంటీర్లు, హోంగార్డులు, ఎన్‌సీసీ/ఎన్ఎస్ఎస్ క్యాడెట్లు, నెహ్రూ యువ కేంద్రాల ప్రతినిధులు, పాఠశాలలు, కళాశాలల విద్యార్థులను ఈ డ్రిల్స్‌లో భాగస్వాములను చేయనున్నారు.

## రేవంత్ రెడ్డి వల్ల తెలంగాణ ప్రతిష్ట దెబ్బతింటోంది

- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తెలంగాణకు శాపమన్న కేటీఆర్
- అత్యంత అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని విమర్శ
- రేవంత్ రెడ్డి గారూ, దొంగను దొంగలాగే చూస్తారు: కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,మే6,(నిజం చెపుతాం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ సంఘాల సమావేశంలో చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. "ఎక్కడకి వెళ్లినా దొంగలా చూస్తున్నారని ముఖ్యమంత్రి అంటున్నారు. మరి దొంగను దొంగలా కాకుండా ఎలా చూస్తారు? నోట్ల కట్టలతో దొరికిన దొంగను కచ్చితంగా దొంగ అనే అంటారు, దొంగలాగే చూస్తారు. ఒక విశ్వసనీయత లేని ఓటుకు నోటు దొంగను కాంగ్రెస్ అనే ఒక వెర్రి పార్టీ గుడ్డిగా నమ్మి ముఖ్యమంత్రిని చేసింది. కానీ దేశంలో మిగతా ఎవరూ నమ్మడం లేదు. మోసగాళ్లను, దొంగలను దొంగే అంటారు. చివరి రోజు వరకు నిన్ను అలాగే అంటారు. కాంగ్రెస్ పార్టీ దొంగ చేతికి తాళాలు ఇచ్చింది" అని తీవ్రంగా మండిపడ్డారు.

### ముఖ్యమంత్రి మాటలు శాపంగా మారాయి....

ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర భవిష్యత్తుకు శాపంగా పరిణమించాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు కేటీఆర్ నేడు తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యల వల్ల తెలంగాణ రాష్ట్ర ప్రతిష్ఠ దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు పీఆర్సీ, డీఏలు చెల్లించాలని కోరితే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను ప్రజల ముందు ప్రతినాయకులుగా నిలబెట్టే ప్రయత్నం చేస్తారా అంటూ రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని అడిగిన ఉద్యోగుల పట్ల ముఖ్యమంత్రి అనుచితంగా మాట్లాడారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఉద్యోగులకు అనేక హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు.కానీ అధికారంలోకి వచ్చాక వాటిలో ఏ ఒక్కటీ నెరవేర్చలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యోగుల త్యాగాలు, వారి పోరాటం గురించి రేవంత్ రెడ్డికి ఇసుమంతైనా అవగాహన లేదని దుయ్యబట్టారు. 'ఫ్రీ జోన్ హైదరాబాద్' అని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తీర్పు వస్తే, తెలంగాణ ఉద్యోగులు దానిని తీవ్రంగా వ్యతిరేకించారని, తెలంగాణ ఎన్జీవోలు అప్పట్లో గొప్ప ఉద్యమం నడిపారని ఆయన గుర్తుచేశారు.తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులు చురుగ్గా పాల్గొని రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషించారని అన్నారు.రాష్ట్రం ఏర్పడిన తర్వాత, దేశంలో మరెక్కడా లేని విధంగా, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే తెలంగాణ ఉద్యోగుల వేతనాలు ఎక్కువగా ఉండాలన్న సంకల్పంతో కేసీఆర్ 73 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చారని, ఒక ప్రత్యేక ఇంక్రిమెంట్ కూడా మంజూరు చేశారని తెలిపారు.



## రష్యా రాజధానిపై 100 డ్రోన్లతో విరుచుకుపడిన ఉక్రెయిన్

- ఉక్రెయిన్, రష్యా మధ్య కొనసాగుతున్న దాడులు, ప్రతిదాడులు
- మాస్కో సమీపంలో నాలుగు, ఇతర ప్రాంతాల్లో 9 విమానాశ్రయాలు మూసివేత
- ఖార్కివ్‌పై రష్యా డ్రోన్ల దాడి... పౌరులకు గాయాలు, ఆస్తి నష్టం.

మే6,(నిజం చెపుతాం) రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం ముగింపు దిశగా అమెరికా వంటి దేశాలు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, ఇరు దేశాల మధ్య దాడులు, ప్రతిదాడులు ఆగడం లేదు. తాజాగా ఉక్రెయిన్ దళాలు రష్యా భూభాగంపై భారీ స్థాయిలో డ్రోన్లతో విరుచుకుపడగా, రష్యా కూడా తీవ్రంగా ప్రతిస్పందించింది. ఈ దాడుల నేపథ్యంలో మాస్కో సహా పలు ప్రాంతాల్లో విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడింది.ఉక్రెయిన్ నేడు రష్యాలోని డజనుకు పైగా ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని వందకు పైగా డ్రోన్లతో దాడులు చేపట్టింది. ఈ దాడుల ధాటికి మాస్కో సమీపంలోని నాలుగు ప్రధాన విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

## పూర్తి సహకారం అందిస్తాం..

- పహల్గామ్‌లో ఉగ్రదాడి... ఖతార్ అమీర్ షేక్ తమీమ్ నుంచి ప్రధాని మోదీకి ఫోన్
- బాధిత కుటుంబాలకు ఖతార్ అమీర్ ప్రగాఢ సంతాపం
- ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ
- దాడి సూత్రధారులను చట్టం ముందు నిలబెట్టడంలో పూర్తి సహాయం



మే6,(నిజం చెపుతాం) జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదాడి ఘటనపై ఖతార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ క్లిష్ట సమయంలో భారత ప్రజలకు తమ పూర్తి సంఘీభావం తెలుపుతున్నట్లు ఖతార్ అమీర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్-థానీ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఫోన్ ద్వారా సంభాషించి, ఈ మేరకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ప్రధాని నరేంద్ర మోదీ, ఖతార్ అమీర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్-థానీ మధ్య జరిగిన సంభాషణలో పహల్గామ్ ఉగ్రదాడి ప్రధానంగా చర్చకు వచ్చింది. ఈ దాడిని ఖండించిన అమీర్, ఉగ్రవాదంపై పోరాటంలో భారతదేశానికి తమ దేశం సంపూర్ణ మద్దతు ఇస్తుందని పునరుద్ఘాటించారు. దాడికి పాల్పడిన దుండగులను గుర్తించి, వారిని చట్టం ముందు నిలబెట్టేందుకు భారత్ చేసే అన్ని ప్రయత్నాలకు పూర్తి సహకారం ఉంటుందని ఆయన ప్రధాని మోదీకి హామీ ఇచ్చారు.ఈ కష్టకాలంలో ఖతార్ అమీర్ చూపిన సంఘీభావానికి, అందించిన మద్దతుకు ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇరు దేశాల నేతలు తమ సంభాషణ సందర్భంగా భారత్-ఖతార్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవాలన్న తమ నిబద్ధతను మరోసారి చాటుకున్నారు. ఈ ఏడాది ప్రారంభంలో ఖతార్ అమీర్ భారత పర్యటన సందర్భంగా తీసుకున్న కీలక నిర్ణయాలను త్వరితగతిన అమలు చేయాలనే సంకల్పాన్ని కూడా వారు పునరుద్ఘాటించారు.



## కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తుల స్వీకరణ

- కార్డుల్లో మార్పులు, చేర్పులకు కూడా అనుమతి
- క్యూఆర్ కోడ్, ప్రభుత్వ చిహ్నంతో స్మార్ట్ కార్డుల జారీ
- నెల రోజుల పాటు దరఖాస్తు ప్రక్రియ... గ్రామ/వార్డు సచివాలయాల్లో దరఖాస్తు
- ఈ నెల 12 నుంచి వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కూడా దరఖాస్తుల స్వీకరణ

అమరావతి,మే6,(నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ కార్డులు లేని వారికి కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రేపటి (మే 7) నుంచి రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులను స్వీకరించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. దీంతో పాటు, ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులలో అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకునేందుకు కూడా వీలు కల్పించనున్నట్లు ఆయన తెలిపారు.

## హైదరాబాద్‌లో 'మిస్ వరల్డ్' సందడి..

- మే 31 వరకు చౌమొహల్లా ప్యాలెస్‌లో మిస్ వరల్డ్-2025 పోటీలు
- భద్రతా కారణాలతో చార్మినార్, పరిసర ప్రాంతాల్లో దుకాణాలు, వ్యాపారాల మూసివేత



హైదరాబాద్,మే6,(నిజం చెపుతాం) హైదరాబాద్ నగరం మరో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ కార్యక్రమానికి వేదిక కానుంది. మే 10వ తేదీ నుంచి 31 వరకు చారిత్రక చౌమొహల్లా ప్యాలెస్ (ఖిల్వత్ ప్యాలెస్)లో 'మిస్ వరల్డ్-2025' పోటీలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో, పోలీసులు భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేస్తున్నారు. ఇందులో భాగంగా చార్మినార్‌తో పాటు పాతబస్తీలోని పలు ప్రాంతాల్లో దుకాణాలు, వ్యాపార సముదాయాలను తాత్కాలికంగా మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## స్మితా సబర్వాల్‌పై ప్రభుత్వానికి కక్ష లేదు..



హైదరాబాద్,మే6,(నిజం చెపుతాం) ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ విషయంలో తెలంగాణ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందన్న ఆరోపణలను మంత్రి శ్రీధర్ బాబు ఖండించారు. "అధికారులు ఎవరైనా కొన్ని నియమ నిబంధనలను అనుసరించాల్సి ఉంటుంది. స్మితా సబర్వాల్‌పై మాకు ఎలాంటి కక్ష లేదు" అని ఆయన స్పష్టం చేశారు.కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో స్మితా సబర్వాల్ వ్యాఖ్యల విషయం తెలిసిందే.

## పాకిస్థాన్ సరిహద్దుల్లో నేడు భారత వాయుసేన 'వార్ గేమ్స్'

- రాజస్థాన్ భూభాగంలో భారీస్థాయి యుద్ధ విన్యాసాలకు సర్వం సిద్ధం
- రఫేల్, సుఖోయ్-30, మిరాజ్ 2000 యుద్ధ విమానాలతో కసరత్తు
- విన్యాసాల వేళ సరిహద్దు విమానాశ్రయాల నుంచి రాకపోకలు బంద్
- దేశవ్యాప్తంగా 300 ప్రాంతాల్లో పౌర రక్షణ మాక్ డ్రిల్స్



మే6,(నిజం చెపుతాం) భారత వాయుసేన వార్ గేమ్స్ చేపడుతోంది. పాకిస్థాన్‌తో ఉన్న అంతర్జాతీయ సరిహద్దు వెంబడి రాజస్థాన్ భూభాగంలో భారీస్థాయి యుద్ధ విన్యాసాలు నిర్వహించడానికి సిద్ధమైంది. అదే సమయంలో దేశవ్యాప్తంగా పౌరుల భద్రత, సంక్షోభ సమయాల్లో అనుసరించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్స్ కూడా జరుగుతున్నాయి.వాయుసేన వర్గాల సమాచారం ప్రకారం ఈ విన్యాసాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

సంస్థాన్ నారాయణపురం,మే06,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారముతో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులు.సీఎంఆర్ పేద కుటుంబాలకు ఆర్థిక భరోసాను ఇస్తూ తమ అవసరాలను ఆరోగ్య సమస్యలను తీర్చే విధంగా ఉ ందని ఈ సందర్భంగా చెప్పారు.పేదలు బడుగు బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఈ సందర్భంగా మాట్లాడుతూ చెప్పారు.కొవ్వూరి అశోక్ రూ. 60,000,చిలువేరు బిక్షపతి కి రూ.42,000,ఎడ్ల రాములకు రూ.60000 సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.ప్రజా పాలనలో ప్రభుత్వ పథకాలు పేదలకు అందించే దిశగా ప్రభుత్వము పనిచేస్తుందని ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షులు శ్రీ మందుగుల బాలకృష్ణ మాట్లాడుతూ చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి ఏపూరి సతీష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ,మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎండి



నయుం షరీఫ్,సీనియర్ నాయకులు రాసమల్ల యాదయ్య,పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు,అందే యాదయ్య,మాజీ వార్డు సభ్యులు ఉప్పరగొని యాదయ్య,ఎండి ముస్తఫా ఖాన్,గునిగంటి రాజు గౌడ్,అంతటి స్వామి గౌడ్, రిపోర్టర్ సింగం కృష్ణ,రాసమల్ల గాలయ్య,తదితరులు,పాల్గొని చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.

# మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిగటిద్దాం






**- 4లేబర్ కోడ్ ల అమలుకు వ్యతిరేకంగా పోరాడుదాం**

**- మే 20న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 06(నిజం చెపుతాం)కేంద్ర ప్రభుత్వం అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ,లేబర్ కోడ్ ల రద్దును కోరుతూ...మే 20న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో అన్నిరంగాల కార్మికవర్గం పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ కార్మికులకు పిలుపునిచ్చారు. స్థానిక తిరందాసు గోపి మీటింగ్ హాల్ లో జరిగిన సీఐటీయు జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులకు హాజరై ప్రారంభించి మాట్లాడుతూ...కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం గతంలో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా కార్మికులను మోసగిస్తూ 4లేబర్ కోడ్ లను తీసుకొస్తున్నారు. కనీస వేతనం, సంఘం పెట్టుకునే హక్కు,సమ్మె హక్కు కాలరాయబడ్డాయి. 8గంటల పనిని 12గంటలకు పెంచి కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంబంగా ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను ధ్వంసం చేస్తూ ప్రభుత్వ రంగంలో కార్మికొద్యమం మీద,కార్మిక ఐక్యత మీద దాడి చేస్తుంది. కులం,మతం,అస్తిత్వ భావజాలంతో కార్మికొద్యమం దెబ్బ తీయడానికి,రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుంది. కావున కార్మిక ఐక్య పోరాటలను ఉధృతం చేస్తూ జాతీయ స్థాయిలో కార్మిక సంఘాలు ఇచ్చిన మే 20 దేశ వ్యాపిత సమ్మెను కార్మిక వర్గ కర్తవ్యంగా భావించి ప్రతీ కార్మికుడు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ పాషా,గొరిగే సోములు,జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ,తుర్కపల్లి సురేందర్,సుబ్బురి సత్యనారాయణ,గడ్డం ఈశ్వర్ జిల్లా కమిటీ సభ్యులు పైళ్ల గణపతి రెడ్డి,బొడ్డుపల్లి వెంకటేశం,పొట్ట యాదమ్మ,పుప్పాల గణేష్,పోతారాజు జహంగీర్,గంధమల్ల మాతయ్య,మంచాల మధు,బందెల బిక్షం, కూరెళ్ల నర్సింహ,మిషన్ భగీరథ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీను,ప్రిమియర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి చెక్క రమేష్,కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రేఖ నాయకులు నకిరేకంటి రాము,కూరెళ్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత...

మునుగోడు మే 06 (నిజం న్యూస్): మునుగోడు మండలం చొల్లెడు గ్రామానికి చెందిన వంగూరి అంజయ్య వ్యవసాయం కి చెందిన ఎద్దు రెండు నెలల క్రితం షాక్ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది, ఇప్పుడు మేకపోతు మేతకు వెళ్లగా కరెంట్ షాక్ కొట్టి చనిపోయింది, రెండు నెలల వ్యవధిలో రెండు మూగజీవులు చనిపోయాయి అట్టి విషయం తెలుసుకున్న మన ప్రియతమా నాయకులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రధాన అనుచరుడు వంగూరి అశోక్ మానవత్వంతో వంగూరి అంజయ్య కుటుంబానికి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు ఇచ్చి వారి కుటుంబాన్ని ఆధుకున్నారు. ఈ కార్యక్రమం లో చోల్లేడు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బుడిగాపాక రవి, ఎంపీటీసీ వనం నిర్మల యాదయ్య, ఉప్పసర్పంచ్ లు గోదాల శంకర్ రెడ్డి, బొడ్డు శంకరయ్య, వంగూరి మల్లేష్, వనం



దుర్గయ్య, బుడిగాపాక నరసింహ్మ, మరియు మండల యువజన కాంగ్రెస్ నాయకులు కట్కూరి మహేష్, కొంక స్వామి తదితరులు పాల్గొన్నారు...

# కట్ట మైసమ్మ గుడి నిర్మాణానికి విరాళం అందజేసిన మాజీ జెడ్పిటిసి కమిటీ చైర్మన్ సీఎన్ రెడ్డికి అందజేత

వలిగొండ మే 6 (నిజం చెపుతాం) మండల పరిధిలోని అరూరు గ్రామ దేవత కట్ట మైసమ్మ గుడి నిర్మాణానికి ఆరూర్ గ్రామ వాస్తవ్యుడు, యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి విరాళంగా 60,116/- రూపాయలను కట్ట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ సిఎన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఆరూరు గ్రామశాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ యాదవ్ మోహన్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోలేపాక యాదయ్య, మాజీ సర్పంచ్ పోలెపాక సమ్మయ్య, మాజీ ఎంపీటీసీ పోలెపాక చంద్రయ్య, పోలెపాక యాదయ్య, బండారి నరసింహారెడ్డి, జక్కిడి శ్రీనివాస్ రెడ్డి, బోగారం దాసు, ఆవుల స్వామి, ఆవుల సత్యనారాయణ, ఆవుల బిక్షపతి, బండ్ల అచ్చయ్య, కనుక చారి నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# విజ్ఞాన్ స్కూల్ విద్యార్థిని అభినందించిన యశిల్ గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 06 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని విజ్ఞాన్ హై స్కూల్ చెందిన విద్యార్థినికి ఇటీవల విడుదల అయినా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా మొదటి ర్యాంకు సాధించిన ఎం.అక్షయ ను శాలువాతో సత్కరించి జె.వై.జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమె ఉన్నతమైన చదువుల కోసం 10వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన జై.వై.జి ఫౌండేషన్ అధినేత,సామాజిక వేత్త,బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు జడల యశిల్ గౌడ్,జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన విజ్ఞాన్ పాఠశాల చైర్మన్ పగిడాల జలంధర్ రెడ్డిని అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ...విద్యార్థులపై చదువుల కొరకు ఫౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ హై స్కూల్ కరస్పాండెంట్



పగిడాల పురేందర్ రెడ్డి విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నేను సైనికుడిలా పనిచేస్తా...ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలి

**- అభయహస్తం ఆరు గ్యారెంటీలను ఇంటింటికి అందేలా చూడాలి.**

**- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.**

ఆలేరు మే 6 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక వైఎస్ఎన్ వార్డెన్ లో మంగళవారం నాడు సంస్థాగత సన్నాహక నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి,ఆలేరు నియోజకవర్గ కోఆర్డినేటర్,వరంగల్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ధనవంతి మరియు డాక్టర్ పులి అనిల్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ దేశ రాజకీయాలు రాష్ట్ర రాజకీయాలు కూడా గ్రామస్థాయి నుంచి పటిష్టంగా ఉండాలనే లక్ష్యంతో రాబోయే రోజుల్లో భావి ప్రధాని రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలంటే తామందరూ గ్రామస్థాయి నుంచి పనిచేసి అట్టి బాధ్యతను భుజాన వేసుకునే వారికే అట్టి బాధ్యతలు ఇవ్వాలని రాహుల్ గాంధీ ఆలోచన అని అన్నారు.అలా చేసినప్పుడే రేపు స్థానిక సంస్థల్లో విజయం సాధించడానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు.ప్రతి ఒక్కరూ సైనికులలాగ పనిచేసి సంస్థ గత ఎన్నికల్లో విజయం సాధించి పార్టీ భవిష్యత్తుకు అలాగే మళ్లీ అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించి రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సోనియా గాంధీ ఇచ్చినప్పుడు మిగులు బడ్జెట్ తో ఇస్తే ఇవాళ




దివాలా చేశారన్నారు.టిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అప్పులు చేసి దోపిడీ చేసి తప్పులు చేస్తే వాటన్నింటినీ సీఎం రేవంత్ రెడ్డి ఒక్కొక్కటిగా సరిదిద్దుకుంటూ వస్తున్నారన్నారనీ అన్నారు.పార్టీ కోసం కష్టపడ్డవారికే పదవులు దక్కుతాయన్నారు.పదవి వచ్చిందంటే బాధ్యత మరింత పెరిగినట్టున్నారు.గ్రామాల్లో అందరికీ కాంగ్రెస్ పార్టీ అందించే అభయ హస్తం ఆరు గ్యారెంటీ పథకాలను ఇంటి ఇంటికి అందేలా చూడాలన్నారు.గ్రామాలలో ఉండే సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో జనగాం ఉపేందర్ రెడ్డి,కాంగ్రెస్ ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎంఏ.ఎజాస్,యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ వెంకట స్వామి,వెంకటరాజు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బేస్ బాల్ క్రీడకరునికి ఆర్థిక సాయం

సంస్థాన్ నారాయణపురం,మే06,(నిజం చెపుతాం):ఇంటర్నేషనల్ భేస్ బాల్ ఆటలో సెలక్షన్ లో సెలెక్ట్ అయిన ఒక నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేసిన పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మెగా రెడ్డి,డీసీసీబీ ఛైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,వట్టికోటి శేఖర్.ఈ సంవత్సరం 15/05/2025 నుండి 21/05/2025 న జరగబోయే ఇంటర్నేషనల్ బేస్ బాల్ టోర్నమెంట్ లో తెలంగాణ రాష్ట్ర నికి చెందిన నల్గొండ జిల్లా మునుగోడు మండలం,పలివెల గ్రామ పంచాయతీ కి చెందిన ఓ నీరుపెద్ద కుటుంబానికి చెందిన యువకుడు గుత్తి శివకుమార్ తండ్రి సత్తయ్య కు పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మెగా రెడ్డి,యాభై వేల (50,000/-) రూపాయలు ఆర్థిక సహాయం,ఉ మ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,(20,000/-)రూపాయలు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్ యాభై వేల (50,000/-)రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదని క్రీడ కారుడు శేఖర్ కి ఎల్లప్పుడు తమ సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.



# రాజీవ్ యువ వికాస్ పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలి...

**- టిజెయు జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 06(నిజం చెపుతాం)రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిరుద్యోగుల కోసం ఉపాధి అవకాశం పెంచడానికి ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని టీజేయు కార్యాలయంలో జర్నలిస్టు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తూ,ఎలాంటి జీతభత్యాలు లేకుండా స్వచ్ఛందంగా సేవలందిస్తున్నారని గుర్తు చేశారు. జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని రాజీవ్ యువ వికాసం పథకంలో ప్రాధాన్యత కల్పించి ఆదుకోవాలని



కోరారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,రాష్ట్ర నాయకులు సుక్క అశోక్,జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**- ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో 06(నిజం చెపుతాం)ఆత్మకూరు మండల పరిధిలోని ఉప్పల పహాడ్ గ్రామంలో సీసీ రోడ్డును ప్రారంభించి,బిక్కెరు వాగులో చెక్ డ్యామ్ నిర్మాణ పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి...





## - కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చల జరపాలి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మే 06(నిజం చెపుతాం)ఆదివాసీ ప్రాంతాల్లో మోహరించిన సైనిక బలగాలను వెనక్కి తీసుకోవాలి కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చల జరపాలి,ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక,ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో బట్టు రామచంద్రయ్య అధ్యక్షులతన రిటైర్డ్ ఉద్యోగుల భవన్ లో జరిగిన పౌర సభలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు,సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్,సిపిఐ ఎం.ఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు కె.ఉప్పలయ్య,తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు కాశపాక మహేష్ లు మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులను అంతం చేస్తామని ఆపరేషన్ కగార్ పేరుతో మధ్య భారతం దండకారణ్యంలో లక్షలాది మంది సైనిక బలగాలతో వైమానిక దాడులకు పాల్పడ్డుతూ మావోయిస్టుల పేరుతో అమాయక ప్రజలైన ఆదివాసీ గిరిజనులను పట్టుకోని కాల్చి చంపుతూ నిత్యం రక్తపుటేరులు పారిస్తూ సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ దేశాలతో పారిశ్రామిక ఒప్పందాలు చేసుకొని ఇక్కడ ఖనిజ సంపదను పెట్టుబడిదారీ దేశాలకు దోచి పెడుతూ ఈ దేశ పౌరులపై యుద్ధాన్ని ప్రకటించి కగార్ పేరుతో హత్యాకాండ కోనసాగిస్తుందనీ మరోవైపు ఈ యుద్ధానికి వ్యతిరేకంగా ఆదివాసీ హక్కులకోసం ఖనిజ సంపదను కాపాడాలని కోరుతూ..ప్రజాస్వామ్య బద్ధంగా బయట సమాజంలోని ప్రజలు ప్రజాస్వామికవాదులు, రచయితలు,జర్నలిస్టులు,మేధావుల నుండి వస్తున్న ప్రశ్నను నిరసనను కూడా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే అర్బన్ నక్సల్ అనే ముద్ర వేసి ఉపా కేసులు పెట్టి జైల్లలో బంధిస్తుంది ఇలా అన్నివిధాలా ప్రజలపై రకరకాలుగా దాడులకు పాల్పడ్డతూ..ఇప్పుడు తన దోపిడీ పాలనను మరింత తీవ్రతరం చేస్తూ రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాల్సిన ప్రభుత్వం రాజ్యాంగానికి వ్యతిరేకంగా చంపేస్తాం అంతం చేస్తామని మాట్లాడటం దుర్మార్గమైన చర్య అవుతుందని ఒక వైపు మావోయిస్టులు చర్చలకు సిద్ధం అని ప్రకటించినప్పటికీ కూడా ప్రభుత్వం స్పందించకుండా ఇంకా దాడులకు పాల్పడి చంపడం చేయడం సిగ్గుచేటని ఈ విషయమై ప్రజలు ప్రజాస్వామికవాదులు రచయితలు మేధావులు వ్యతిరేకిస్తున్నారని కనుక ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజాస్వామ్య బద్ధంగా రాజ్యాంగ బద్దంగా అలోచించి ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి దండకారణ్యంలో మోహరించిన సైనిక బలగాలను వెనక్కి తీసుకోని మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదే సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా తమ జాతీయ పార్టీ నాయకులతో మాట్లాడి తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ఎన్ డి ఆర్ జిల్లా కార్యదర్శి పంగ రవి,విరసం సభ్యులు పి చిన్నయ్య,డిటిఎఫ్ జిల్లా అద్యక్షులు మైలారం సత్తయ్య, పిఎంసి అద్యక్షులు సిరిపంగ శివలింగం,తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా నాయకులు శీలం స్వామి,ఎంఆర్ పి ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్,ఎఐకేఎంఎస్ మామిడాల బిక్షపతి,సీనియర్ జర్నలిస్టు సామ మల్లారెడ్డి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్,తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాల్ రాజు,వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కొంమదుగు నర్సింహ్మా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీలకు ఘన సన్మానం

నేరేడుచర్ల మే, 6 (నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ మార్కులు సాధించిన గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన అఖిల, స్రవంతి లను మంగళవారం కళాశాల సిబ్బంది వారి గ్రామానికి వెళ్లి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రభుత్వ కళాశాల బలోపేతం కోసం పెంచికల్ దిన్న, జాన్పహాడ్, పొనుగోడు, అప్పన్నపేట, అబ్బిరెడ్డిగూడెం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ కళాశాలలోనే విద్యార్థులను చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ వెంకటరమణ, అధ్యాపకులు మద్దిమడుగు సైదులు, శ్రీనివాసులు, ప్రణతి, వెంకన్న, నరేందర్, సునీత, నరసింహా చారి, గణేష్, వెన్నెల, ప్రసాదు, అపర్ణ, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



# నేరేడుచర్ల పట్టణంలో నిరుపేదలకు అల్పాహారం పంపిణీ

## - లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

నేరేడుచర్ల మే 6 నిజంచెపుతాం న్యూస్ : నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిమ్మల పాండురంగారావు సహకారంతో మంగళవారం నిరుపేదలకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జీలకర రామస్వామిమాట్లాడుతూ పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం సేవలందించంలో లయన్స్ క్లబ్ఎల్లప్పుడూమందుటుందన్నారు. కార్యక్రమంలో జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, మాజీ అధ్యక్షుడు యడవల్లి సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్. యూసుఫ్, సభ్యులు పూర్ణచంద్రా రెడ్డి, కనకయ్య, లక్ష్మారెడ్డి, శ్రీను, విశ్వనాథం, నాగార్జున, వెంకటరెడ్డి, కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.



# వాసవి,వనిత క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం

నేరేడుచర్ల మే, 6(నిజం చెపుతాం న్యూస్):వాసవీ, వనితా క్లబ్బు ఆధ్వర్యంలో: నేరేడుచర్ల వాసవీ, వనితా క్లబ్బుల ఆధ్వర్యంలో పట్టణంలోని పోలిశెట్టి వినయ్ ధనలక్ష్మిల దంపతుల కుమారుడు పోలిశెట్టి మనీష్ జన్మదిన సందర్భంగా,చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద మంగళవారం పులిహోర, మజ్జిగ పంపిణీ చేశారు.




కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, జిల్లా పారాయణం చైర్మన్ కందిబండ వాసంతి, జిల్లా పండుగలు, సాంప్రదాయాల చైర్మన్ వీరవెల్లి శ్రీలత, జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీనారాయణ, వనితా క్లబ్ అధ్యక్షురాలు గరిణె జ్యోతి, రేపాల ఊర్మిళ, కట్టమూరి మధు, రాచకొండ అంజయ్య, మాశెట్టి సైదయ్య, గరిణె వాసు, కందిబండ నాగేశ్వరరావు, చందా కిషన్, వాసు, అనిల్ తదితరులు ఉన్నారు.

# స్త్రీల ఆత్మగౌరవాన్ని భంగపరిచే అందాల పోటీలను ప్రతిఘటిద్దాం...

## -బట్టుపల్లి అనురాధ ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి

వలిగొండ మే 6 (నిజం చెపుతాం) స్త్రీల ఆత్మ గౌరవాన్ని భంగపరిచే అందాల పోటీలను ప్రతిఘటించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ పిలుపునిచ్చారు. మంగళవారం ఐద్వా సభ్యత్వ క్యాంపియన్ ను వలిగొండ పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 72వ మిస్ వరల్డ్ పోటీలు హైదరాబాద్ లో గొప్పగా ప్రారంభం చేస్తున్నామని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం సుమారు వందల కోట్ల రూపాయలు ఏరకంగా ఖర్చు చేస్తుందని ప్రశ్నించారు. రాష్ట్రంలో జరుగుతున్న మహిళల దాడులు, హత్యలు విషయంలో ప్రభుత్వం ఎందుకు సక్రమంగా చర్యలు తీసుకోలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అప్పులు పుడతలేవని రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెపుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం దుబాయ్ తో పోటీ పడి హైదరాబాద్ లో నిర్వహించడం వల్ల ఏం ఉద్ధరిస్తారని సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత 10 సంవత్సరాల్లో కేసిఆర్ 6లక్షల 71వేల కోట్లు, 15నెలల్లో రేవంత్ రెడ్డి 1లక్ష 50వేల కోట్లు మొత్తం 8లక్షల 24వేల కోట్లు అప్పు



చేశారని రాష్ట్రం అప్పుల ఊబిలోకి వెళ్ళిందని మర్చిపోయారా...? మిస్ వరల్డ్ పోటీల వెనుక ఉన్న రహస్యం బయట పెట్టాలని డిమాండ్ చేశారు. మహిళలు ఈ పోటీలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు కర్నాటి మత్స్యరాణీ, పట్టణ కార్యదర్శి గర్దాసు నర్మద, సహాయ కార్యదర్శి కూర మంగమ్మ, నాయకులు వేముల లలిత, ఉండ్రాటి నాగలక్ష్మి, సిర్పంగి స్వప్న, ఐలమ్మ, నర్మద తదితరులు పాల్గొన్నారు.

# బూరుగడ్డ దేవాలయంలోశ్రీ ఆంజనేయ స్వామి పంచామృత అభిషేక కార్యక్రమం...


హుజూర్ నగర్ మే 6 నిజం చెపుతాం న్యూస్ బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి" వారికి పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమమును ఈరోజు 06-05-2025 మంగళవారం సమయము ఉదయం 9-00 గంటలకు జరిగినది,ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు:- గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్. వేముల నరసింహారావు. కోలా కృష్ణ ప్రసాద్. పెనుబేల్లి హనుమంతరావు. మేరిగా కవిత, మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, మరియు వీరస్వామి. నరసయ్య. వెంకన్న.



గంగరాజు. మరియు అనసూర్యమ్మ, లక్ష్మీ, పుష్ప. శిరీష. త్రివేణి. మరియు ఆలయ సిబ్బందిఅధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# బావిలో పడి బాలుడు మృతి....

వలిగొండ మే 6 (నిజం చెపుతాం)మండలం పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో స్నానానికి వెళ్లిన బాలుడు కాలుజారి బావిలో పడి మృత్యువాత పడ్డాడు. వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం తుర్కపల్లి గ్రామానికి చెందిన బట్టు సుధాకర్ చిన్న కుమారుడు బట్టు చరణ్ (12) పుట్టుకతోనే మూగ చెవిటి అతని సోదరుడి కుమారుడు గౌతమ్ తో కలిసి సోమవారం 5వ తేదీన తుమ్మల బాల్‌రెడ్డి వ్యవసాయ బావి వద్ద స్నానం చేయడానికి వెళ్లారు. ఇద్దరికీ ఈత రాకపోవడంతో బావి ఒడ్డున స్నానం చేస్తున్న సమయంలో అతని కుమారుడు చరణ్ ప్రమాదవశాత్తు కాలు జారి బావిలో పడి మునిగిపోయాడని ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు. ఇది చూసిన అతని సోదరుడి కుమారుడు గౌతమ్ ఇంటికి వచ్చాడు కానీ భయంతో జరిగిన విషయాన్ని ఎవరికీ చెప్పలేదు. ఎంతకీ చరణ్ ఇంటికి రాకపోవడంతో గౌతమ్ ను ప్రశ్నించిన తల్లిదండ్రులకు సాయంత్రం జరిగిన విషయాన్ని తెలిపాడు. అనంతరం



గ్రామస్తులతో కలిసి వ్యవసాయ బావి వద్ద మోటార్ సాయంతో నీటిని తొలగిస్తుండగా మంగళవారం 6 తేదీన ఉదయం 5:30 కు చరణ్ మృతదేహాన్ని వెలికి తీశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యుగేందర్ గౌడ్ తెలిపారు.

# గోశాల గోవులకు గ్రాసం ఇచ్చిన జక్కుల సాంబయ్య మరియుకాంగ్రెస్ నాయకులు...

హుజూర్ నగర్ మే 6 నిజం చెపుతాం న్యూస్ హిందూ సాంప్రదాయ సిద్ధాంతంలో సకల దేవతామూర్తుల స్వరూపంగా గోమాతను కొలుస్తూ పూజిస్తుంటారు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మట్టపల్లి లో శ్రీ రాజ్యలక్ష్మి గోశాలకు గోవులకు గ్రాసం గా తోడ్పాటు అందించాలని యాదవ సోదరుడు రెండవ వార్డు మాజీ కౌన్సిలర్ జక్కుల సాంబయ్యదాతగా ఈరోజు హుజూర్నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు,మరియు ఉపాధ్యక్షులు కోడి ఉపేందర్ యాదవ్ , కోల్లపూడి యోహాన్, మాజీ కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు, సోషల్ మీడియా వారియర్ కొత్తూరు క్రాంతి కుమార్, కస్తాల సైదులు,తండు సాయిరాం గౌడ్, కంప గోపి, పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సప్పిడి సావిత్రి, గడ్డము అనిల్, గొట్టే కిరణ్ జానీ మరియు అభయాంజనేయ దేవస్థాన చైర్మన్ పోలిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు మట్టపల్లి గోశాలలో 150 గోవులు వున్నాయని సర్వదేవతల నిలయం గోమాత, అట్టి గోమాత లకు గడ్డి,



బెల్లం, నవధాన్యాలు , గ్రాసం ఇచ్చిన దాతలకు అష్ట ఐశ్వర్యాలు ,ఆయరారోగ్యాలు ఇవ్వాలని గోమాతల ను కోరుతున్నాము. పుట్టినరోజు, పెండ్లిరోజుసందర్భంగా చెప్పండి.పశుగ్రాసం కొరత లేకుండా ధాతలు రైతులు ముందుకు వచ్చి గడ్డిని గోశాలకు వితరణ

# కోదాడలో కరపత్రాలు ఆవిష్కరించిన బీసీ నేతలు

## - బీసీ హక్కుల సాధన సమితి జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

## - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

కోదాడ, మే 06(నిజం చెపుతాం)ఈనెల 13వ తేదీన కోదాడ మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ ఎల్ఐసి బిల్డింగ్స్ లో జరగనున్న బీసీ హక్కుల సాధన సమితి మూడవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు మంగళవారం నాడు కోదాడ బీసీ కార్యాలయంలో మహాసభల కరపత్రాలు విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా నిష్పత్తి ప్రకారం బీసీలకు విద్య ఉద్యోగ ఉపాధి రంగాల్లోనూ చట్టసభల్లోను సరైన లభించడం లేదని అందువల్ల ఇటీవల కాలంలో బీసీల ఐక్యత వల్ల తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేపట్టడం బీసీల విజయమని బీసీ ఉద్యమాలకు తలొగ్గి కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణనకు పచ్చ జెండా ఊపిందని ఇది బీసీల మరో విజయం అని వ్యాఖ్యానించారు.దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బీసీ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని బీసీ గురుకుల మరియు కళాశాలలకు సొంత భవనాలు నిర్మించాలని బీసీ హాస్టల్ లో చార్జీలను తక్షణమే విడుదల చేసి బీసీ విద్యార్థులకు అండగా ఉండాలని ఆయన కోరారు.స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీల రిజర్వేషన్ ప్రకటించేంతవరకు ఎన్నికలు నిర్వహించవద్దని కేంద్రంలో పెండింగ్లో ఉన్న తెలంగాణ రాష్ట్ర బీసీ రిజర్వేషన్ బిల్లును షెడ్యూల్ నైన్ లో చేర్చడం ద్వారా తెలంగాణలోని బీసీలకు న్యాయం చేయాలని ఆయన కేంద్రాన్ని కోరారు.13వ తేదీ కోదాడలో జరిగిన బిసి హక్కుల సాధన సమితి జిల్లా మహాసభకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ నాయకత్వం హాజరవుతున్నారని విజయవంతనికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు కరపత్ర కరపత్రాలు చేసేవారి లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు పిలుట్ల కనకయ్య సిరాపురపు శ్రీనివాస్ సుల్తానీ వెంకటేశ్వర్లు దుగ్గేబోయిన అంజయ్య సిద్దిల రాములు జిల్లా శ్రీను లతీఫ్ బాల బోయిన గురవయ్య పాల్గొన్నారు.



# సిపిఐ 15వ మండల మహాసభ వేడుక

**- 35 మంది కౌన్సిల్ సభ్యులు దానిలో13 మంది కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవం**
**- పేద ప్రజల సమస్యల పరిష్కార కోసమే సిపిఐ**
**- మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం.**

చిలుకూరు మే 06:( నిజం చెపుతాం )మండలంలోని నారాయణపురం గ్రామంలో సిపిఐ 15వ మండల మహాసభ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సభలో చేపురి కొండలు పోరండ్ల మట్టయ్య రెమిడాల జయసుధ అధ్యక్షతన జరిగినది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా హాజరైన మునుగోడు మాజీ ఎమ్మెల్యే పళ్ళ వెంకటరెడ్డి. సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం. వారు మాట్లాడుతూ. కమ్యూనిస్టుల పోరాట ఫలితమే పాలకులు సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నారని అన్నారు ఎన్నికల సందర్భంగా. కమ్యూనిస్టు ఎజెండాను అమలు చేస్తామని ఎన్నికల తర్వాత వాటిని మరిచిపోయి దేశ సంపద మొత్తం కార్పొరేట్ వర్గాల పెత్తందారులకు దోచిపెడుతూ పేదవారిని విస్మరిస్తున్నారని అన్నారు. యువతకు కేంద్ర బడ్జెట్లో నిధులను కేటాయించకుండా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా చోద్యం చూస్తున్నయని విమర్శించారు. ఉపాధి హామీ పథకానికి వ్యవసాయ రంగానికి కార్మిక రంగానికి బడ్జెట్లో నిధులను తగ్గించడం వలన దేశం ఏ రకంగా అభివృద్ధి చెందుతుందో పాలకులు ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు ఈ సంవత్సరం మొత్తం కూడా మహాసభల సంవత్సరం అని పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ ఉత్సవాలతో ముందుకు పోతూ అన్ని స్థాయిలలో మహాసభలను జయప్రదం చేసుకొని గత మహాసభల నుండి నేటి మహాసభల వరకు పార్టీ సాధించిన




విజయాలు వైఫల్యాలు చర్చించుకొని నూతన నాయకత్వాన్ని ఎన్నుకొని భవిష్యత్తు కార్యక్రమాలను రూపొందించుకొని ప్రజల పక్షాన నిలబడి బలమైన పోరాటాలకు రూపకల్పన చేసుకుని ఉద్యమాలు నిర్మిస్తామని అన్నారు పార్టీ జెండాను పల్లా వెంకటరెడ్డి ఆవిష్కరించారు 250 మంది ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొనగా 35 మంది కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొని దానిలో 13 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. నూతన మండల కార్యదర్శిగా మండవ వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శిగా షేక్ సాహెబ్ అలీ కాంపాటి వెంకటయ్య.లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ మహాసభ కార్యక్రమంలో. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ సీనియర్ నాయకులు దొడ్డ నారాయణరావు జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లవుల రాములు బద్దం కృష్ణారెడ్డి పుస్తెల నారాయణరెడ్డి బోర వెంకటేశ్వర్లు కొండ కోటయ్య రెమిడాల రాజు కీసర వెంకటేశ్వర్లు కందుకూరు శ్రీను మాదాసు మేరీ సాతులూరి అలివేలు జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కాలేజీ సెట్ కు బందోబస్తు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 06 (నిజం చెపుతాం):-తెలంగాణ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల సెట్ 2025 పరీక్షా కేంద్రాల వద్ద పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు మంగళవారం నిజామాబాద్ సీపీ సాయిచైతన్య తెలిపారు. నగరంలోని పరీక్షా కేంద్రాల వద్ద ఈనెల 10న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12. 30గంటల వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అండర్ సెక్షన్ 163 బీఎన్ఎస్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు.

## టీ యూ: బెడ్, బీపేడ్ పరీక్ష ఫలితాలు విడుదల



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 06 (నిజం చెపుతాం):-టీయూ పరిధిలోని బీఎడ్, బీపీఎడ్ %×, ×××% సెమిస్టర్ పరీక్షల ఫలితాలను వర్సిటీ వైస్- ఛాన్సలర్ ప్రొ.టీ.యాదగిరి రావు, రిజిస్ట్రార్ ప్రొ. ఎంయాదగిరి చేతుల మీదుగా మంగళవారం విడుదల చేశారు. పూర్తి వివరాలు వర్సిటీ వెబ్ సైట్లో పొందుపరిచినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి ప్రొ. సంపత్ కుమార్, అడిషనల్ కంట్రోలర్ టీ.సంపత్, అడిట్ సెల్ డైరెక్టర్ ప్రొ. ఘంటా చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## 'ఎన్నికలలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 06 (నిజం చెపుతాం):-ఉద్యోగ ఉపాధ్యాయులకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి తెలంగాణా టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు లాటికర్ రాము, ప్రధాన కార్యదర్శి మాలకొండయ్య కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయుల గొంతెమ్మ కోరికలు కావని రాజ్యాంగపరంగా రావాల్సిన పీ ఆర్ సీ, డి ఏ చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాల్సిన సీఎం నిన్న మాట్లాడిన మాటలు తీవ్ర నిరాశకు గురిచేశాయని ప్రధాన కార్యదర్శి గంగ ప్రసాద్ వాపోయారు.

## నిజామాబాద్: 'కార్మికులపై పనిభారం తగ్గించాలి'



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 06 (నిజం చెపుతాం):-విద్యుత్ సంస్థలో పనిచేసిన కార్మికులపై పనిభారం తగ్గించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ ఈ కార్యాలయంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడారు. ఆర్టిజన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. నరేశ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.వా

## భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**

షాద్ నగర్ మే 6( నిజం చెపుతాం)బీ భూభారతితో రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. మంగళవారంకొందుర్గు మండల పరిధిలోని శ్రీరంగాపూర్, ఉత్తరాస్ పల్లి గ్రామాల్లో కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులను షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి పరిశీలించారు. అనంతరం వారు భూ సమస్యల గురించి రైతులు ఇస్తున్న అర్జీలను స్వీకరించి వివరాలు తెలుసుకుని సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా సమస్యలు పరిష్కరించుకునేందుకు రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో రూపాయలు 6 లక్షల 30,000 రూపాయల తో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను కలెక్టర్ , ఎమ్మెల్యే కలిసి ప్రారంభించారు. అంతకుముందు మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు, ఎమ్మెల్యేకు



ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సరిత తాసిల్దారులు రమేష్ కుమార్, జగదీశ్వర్ , మండలపార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్ పురుషోత్తం రెడ్డి, రాములు గౌడ్ , గోవర్ధన్ గౌడ్ ,మల్లేష్ గౌడ్ , జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

# పిప్రి తండాలో జిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత అంబలి పంపిణి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 06(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మండలం పిప్రి తండాలో మంగళవారం జిఎంఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోఉచిత అంబలి పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుబ్బపు మచ్చేందర్ గారి సూచన మేరకు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు . పరశురాం రెడ్డి, శ్రీనివాస్, బి. తుకారాం తండా పెద్దమనుషులు తదితరులు ఉన్నారు



## పెళ్ళిరోజు సందర్భంగా సతిసమేతంగా వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఖేడ్ ఎమ్మెల్యే దంపతులు

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి మే 06(నిజం చెపుతాం)కలియుగ దైవం తిరుమల తిరుపతి దేవస్థానంలో మంగళవారం రోజు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి గారి పెళ్ళిరోజు సందర్భంగా సతి సమేతంగా వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకొని నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రజలపై వేంకటేశ్వర స్వామి వారి చల్లని చూపు ఉండాలని వారు స్వామివారిని వేడుకున్నారు



## 10వ వారం కొనసాగుతున్న మజ్జిగ పంపిణీ

జన్నారం, మే 6, (నిజం న్యూస్):- యువ నాయకుడు ముడుగు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జన్నారం మండల కేంద్రం లో గత 10 వారాలుగా ప్రతి మంగళవారం మజ్జిగ పంపిణీ కొనసాగుతుంది. ఎండలు మండు టుండటంతో వార సంత కు వచ్చే ప్రజల దాహర్తి ని తీర్చేందుకు స్వచ్ఛందంగా మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు ముడుగు ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో పొనకల్ మాజీ ఎంపిటిసి రాగుల శంకర్, పిసిఆర్ ఫౌండేషన్ సభ్యులు శ్రీ కోటి జలేందర్, సకినాల భూమేష్, ప్రశాంత్, కుమార్, పాల్గొన్నారు



## విద్యార్థులకు సమ్మర్ క్యాంపులు...





**- ప్రారంభించిన మండల ఎంఈవో వెంకట్ రావ్**

తలమడుగు మే 06 ( నిజం చెపుతాం ప్రతినిధి ) :వేసవి సెలవులలో ఉన్నత పాఠశాల స్థాయిలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంఈవో జడ్పీహెచ్ యస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రావ్ సూచించారు. మంగళవారం తలమడుగు ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంప్‌ను ఎంఈవో ప్రారంభించి మాట్లాడారు. వినోదంతో పాటు విజ్ఞానం పొందుటకు ఈ సమ్మర్ క్యాంప్ దోహదపడుతుందన్నారు.విద్యార్థుల లో గల నైపుణ్యాలను పెంపొందించడానికి అలాగే నూతన నైపుణ్యాలను వెలికి తియ్యడానికి ఈ సమ్మర్ క్యాంపు ఎంతగానో ఉపయోగపడుతుంది అని ఈ క్యాంపు లో ఆర్ట్ క్రాఫ్ డ్రాయింగ్ ఎంబ్రేడరీ ఇండోర్ అవుట్ డోర్ గేమ్స్ యోగ డాన్స్ వంటివి నేర్పడం జరుగుతుంది ఈ క్యాంపుల్లో నిర్వహించబోయే అంశాలు విద్యార్థుల మానసిక శారీరక సాంస్కృతిక అభివృద్ధికి దోహదపడేలా రూపొందించబడ్డాయి అని అందులో ముఖ్యంగా క్యారమ్స్ చదరంగం వంటి బోర్డ్ గేమ్స్ స్కిప్పింగ్ వంటి ఆటలు డ్రాయింగ్ పెయింటింగ్ కాగితాలతో క్రాఫ్ట్ బొమ్మలు తయారుచేయడం వంటి ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ శిక్షణలు కూడా ఇవ్వనున్నారు. అలాగే క్యాంపు వచ్చే విద్యార్థుల కు అల్పాహారం అందజేయ్యడం జరుగుతుంది అని విద్యార్థుల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# పట్టింపు లేని పార్కు...

**- మరమ్మతులకు పర్యవేక్షణ దూరంగా పార్కు**
**- చూసి చూడనట్టు వ్యవహారిస్తున్న అధికారులు**
**- ఆటలకు దూరం అవుతున్న చిన్నారులు**

తలమడుగు మే 06 ( నిజం చెపుతాం ప్రతినిధి) : పిల్లలకు వేసవి సెలవులు ప్రారంభం అయ్యాయి పుస్తకాలతో కుస్తీలు పడ్డ పిల్లలు ఈ వేసవిలో ఆట పాటలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రకృతి ఒడిలో సేద తిరుతారు. పిల్లల ఆనందం ఆహ్లాదం కోసం పార్కులను ఏర్పాటు చెయ్యడం జరిగింది పిల్లలు యువత కోసం ఏర్పాటు చేసిన పార్కులు ఇప్పుడు పూర్తి గా చెడిపోయాయి తిరిగి ఎటువంటి మరమ్మతులకు నోచుకోవడం లేదు మండల కేంద్రం లో గతం లో లక్షలు వెచ్చించి పిల్లల ఆనందం మరియు యువకుల శరీరక దృఢత్వం కోసం వివిధ రకాలు అయినా అట వస్తువులు ఇతర వ్యాయమ పరికరాలతో పార్కు ను ఏర్పాటు చెయ్యడం జరిగింది కానీ అది మునళ్ళ ముచ్చటగానే మరింది. ప్రస్తుతం వేసవి లో పాఠశాలలు లేకపోవడం తో పార్కులో పిల్లలు చక్కగా ఆటలు ఆడుకునే అవకాశం లేకుండా పోయింది. పిల్లల ఆటలకు సంబదించి వారు ఎంతో ఇష్టపడే ఉయ్యాలా జరుడు బండవంటి పరికరాలు చెడిపోయి పార్కులకు రాకుండా దర్శనం ఇస్తున్నాయి ఆట



పరికరాలు ఇతర ముఖ్యమైన పరికరాలు చెడిపోవడం వల్ల పిల్లలు ఆటలకు ఆనందానికి దూరం అవుతున్నారు అయినా దాని గురించి ఎవ్వరు పట్టించుకోవడం లేదు. అధికారులు అటు వైపుగా చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారు. పార్కులో పచ్చదనం శుభ్రత లోపించడం అలాగే పిచ్చి మొక్కలతో కళ విహీనంగా కనిపిస్తుంది పార్కు ఓ వైపు ఆడుకునే పరికరాలు లేక మరోవైపు పిచ్చి మొక్కలతో ఉండడం వల్ల పిల్లలు యువకులు పార్కు వైపు కన్నెత్తి చూడడం లేదు. ఇకనైనా అధికారులు చిన్నారుల విషయం పట్టించుకోని చెడిపోయిన పరికరాలను రిపేర్ చేయించి పార్కు ను అందంగా మలచి పిల్లలకు పూర్వపు సంతోషాన్ని అందించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# వర్షానికి న్యూ పటేల్ నగర్ లో చెట్ల కొమ్మలు విరిగిపోయి విద్యుత్ వైర్లపై పడిపోవడంతో...



అంబర్పేట్ : మే 06( నిజం చెప్పుతాం ) నిన్న రాత్రి కురిసిన వర్షానికి న్యూ పటేల్ నగర్ లో జరిగిన సంఘటన స్థానికులు లిఅంబర్ పేట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ లి దృష్టికి తీసుకురాగా , వెంటనే స్పందించిన కార్పొరేటర్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి సంబంధిత ఆర్టికల్చర్,మరియు విద్యుత్ సిబ్బందిని పిలిపించి చెట్ల కొమ్మలను తొలగింప చేయించడం జరిగింది, మరియు విద్యుత్ సిబ్బందితో తెగిపడిన వైర్లకు మరమ్మత్తులు చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లవంగు ఆంజనేయులు, మహేష్ ముదిరాజ్,రాజ్ కుమార్,సంతోష్ చారి,వినయ్ మరియు స్థానిక బస్తి నాయకులు గట్టయ్య, నరసింహ, సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ కు పాల్పడిన ఇద్దరు నిందితుల అరెస్ట్...




ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 06(నిజం చెపుతాం)మోటార్ సైకిల్ పై వెళ్తున్న దంపతులను అడ్డగించి, బాదితుని మెడలోని బంగారు చైన్ ను మరియు బాదిత మహిళ మెడలోంచి బంగారు పుస్తెలతాడు అపహరించిన ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్న ఘటన మంగళవారం నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శ్రీ అవినాష్ కుమార్ బైంసా ఏ ఎస్ పి %×/ఎ% ఎస్ డి పి ఓ నిర్మల్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తెలిపిన వివరాల ప్రకారం గత నెల ఏప్రిల్ 30వ తేదీన రాత్రి ఇద్దరు దంపతులు మోటార్ సైకిల్ పై నిర్మల్ నుంచి వెంగ్వాపేట కు వెళ్తున్న క్రమంలో, కావేరి కుటీర్ వద్ద ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు వారి మోటార్ సైకిల్ ను అడ్డగించి, బాదితుని మెడలోని బంగారు చైన్ ను మరియు బాదిత మహిళ మెడలోంచి బంగారు పుస్తెలతాడు అపహరించి, వెంట తెచ్చుకున్న ద్విచక్ర వాహనంపై పరారయ్యారు. దీంతో బాధితు ని ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న నిర్మల్ రూరల్ పోలీసులు చైన్ స్నాచింగ్ దొంగల కోసం విస్తృతంగా గాలించారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం మంజులాపూర్ లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా, అనుమానస్పదంగా వచ్చుచున్న ఇద్దరు వ్యక్తులు అక్కడి పోలీసులని చూసి పారి పోయే ప్రయత్నం చేయగా వారిని పోలీసులు పట్టుకొని విచారించగ వారు 1. నాందేడ్ జిల్లా సోనారి తాలూకా, పొన్నాలకు చెందిన పర్భాజీ బాలాజీ రేల్వాడ్ వయస్సు: 29 సం , మరియు 2. తల్వేద గ్రామానికి చెందిన అలిశెట్టి శ్రీనివాస్ వయస్సు: 39 సం అని తెలిసింది, పూర్తి విచారణ లో ఫిర్యాది మెడలోని బంగారు చైన్ ఇంకా మహిళ మెడలోంచి బంగారు పుస్తెలతాడు చోరీ చేసింది తామేనని నిందితులిద్దరూ అంగీకరించారు. వారి వద్ద నుంచి రెండు తులాల బంగారు పుస్తెలతాడు, ఒక తులం బంగారు గొలుసును స్వాధీనం చేసుకొన్నారు, ఆ ఇద్దరినీ రిమాండ్ కు తరలిచడం జరుగుతుంది అని తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుల్ సంతోష్, సత్యనారాయణ లను నిర్మల్ ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనల గురించి తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని నిర్మల్ పోలీసులు తెలిపారు. ఈ సమావేశం లో నిర్మల్ రూరల్ సీఐ మున్నూరు కృష్ణ, నిర్మల్ రూరల్ ఎస్సై.లింబద్రి మరియు సిబ్బంది లు పాల్గొన్నారు. ఈ కేసులో త్వరగా స్పందించి నిందితుల్ని పట్టుకోవటం లో ప్రతిభ చూపిన రూరల్ సీఐ మున్నూరు కృష్ణ, నిర్మల్ రూరల్ ఎస్సై.లింబద్రి మరియు సిబ్బంది నీ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల అభినందించారు

# ఉపాధి హామీ పనులను పరిశీలన చేసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్..



తల్లాడ మే 6 (నిజం చెప్తాం) ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అన్నారి గూడెం గ్రామంలో ఉపాధి హామీ పనులను చేసేటువంటి కూలీలను మర్యాదపూర్వకముగా కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తెల్లూరి చిన్న ఏసు అదే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్ ఆఫీసర్ తో మాట్లాడటం జరిగినది కూలీల పట్ల ఎండాకాలం కాబట్టి వారికి సరైన టైంలో వాటర్ ఇచ్చే విధంగా మరియు ఫాస్ట్ ఎయిడ్ బాక్స్ టెన్ టూ తదితర వాటిపై మీరు దృష్టి పెట్టాలి వేసవి కాలం చేత ఉదయం ముందు చేత తీసుకెళ్లి ఎండలు ఎక్కువ రాకముందు ఇంటికి పంపించే విధంగా పని చేయించాలి వారికి సరైన టయానికి వేతనాలు ఇచ్చే విధంగా అధికారులు దృష్టికి తీసుకెళ్లి చెప్పాలి అదేవిధంగా కూలీల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలి వారికి పని సక్రమంగా చేసే విధంగా కూడా దగ్గరుండి చేపించే బాధ్యతలు కూడా తీసుకోవాలి అని ఇంకా తదితర అంశాలపై చెప్పటం జరిగినది ఇట్లు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ అధ్యక్షులు

# సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు డివిశంకర్రావును అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

### - భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ రామిరెడ్డి



భద్రాచలం మే 6 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: హైదరాబాదులోని మేడ్చల్ లో 3,4 తారీకులలో జరిగిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో, భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ లో పవర్ లిఫ్టింగ్ ప్రాక్టీస్ చేస్తున్న రిటైర్డ్ ఎస్బిఐ మేనేజర్ డివి శంకర్రావు, బంగారు పతకం సాధించడం జరిగింది.పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ట్రేజరర్ మహంతి వెంకటకృష్ణాజి రజిత పతకం ను సాధించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ,మాట్లాడుతూ డివి శంకర్రావు,కి 73 సంవత్సరాల వయసులో బైపాస్ సర్జరీ అయినా కూడా పట్టుదల కార్యదీక్షతో పవర్ లిఫ్టింగ్ లో మూడు నెలల సమయంలోనే ఓనమాలు తో ప్రారంభించిఖమ్మంలోజరిగిన రెండు జిల్లాల స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో బంగారు పతకము,మరియు మూడు నాలుగు తారీకులలో హైదరాబాద్ మేడ్చల్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ పోటీలలో కూడా బంగారు పతకం సాధించడం జరిగింది. అతి తక్కువ కాలంలోనే ఇంతటి విజయానికి కారణమైన, భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డిని, మరియుఅసోసియేషన్ సభ్యులైన, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, మహంతి వెంకటకృష్ణాజి, గూగులోతు శోభ నాయక్ లను కూడా ఈ సందర్భంగా అభినందించడం జరిగింది.

# కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న రంజిత్ ఐఆర్ ఎస్



వేములవాడ, మే 6,(నిజం చెపుతాం) ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని రంజిత్ ఐ ఆర్ ఎస్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు మరియు కోడె మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం వీరికి ఆలయ అర్చకులు నాగిరెడ్డి మండపంలో వేదోక్త ఆశీర్వచనం చేసినారు ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాసశర్మ కండువా కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.

# ఇల్లు లేని పేదవాన్ని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి..



### - కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కేనా.. ఇందిరమ్మ ఇండ్లు

చర్ల మే6 (నిజం చెపుతాం) ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని.. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కేనా.. ఇందిరమ్మ ఇల్లు అని బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు. కో. కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం పత్రికా ప్రకటన లో వారు మాట్లాడుతూకాంగ్రెసు పార్టీ కార్యకర్తలకేన కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు. ఇందిరమ్మ పథకం. అని విమర్శించారు బీద ప్రజల కోసం అసలు ఇళ్లు లేని వారికి చెప్పి అసలైన పేదలకు తీరని అన్యాయం ఈ ప్రభుత్వంచేస్తుందని అన్నారు దీంతో నిజమైన లబ్ధిదారుడుకి అన్యాయం జరుగుతుందన్నారు ప్రతీ పంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కమిటీ సభ్యులుగా ఏసుకొని వారు ఎవరి పేరు వ్రాస్తే వారి పేర్లను ఎమ్మెల్యే అనుమతించడం విచిత్రంగా ఉ ంది గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో మన నియోజకవర్గంలో దళిత బంధు పథకంలో విషయంలో అధికారం బిఆర్ఎస్ పార్టీ ఉన్న భద్రాచలం ఎమ్మెల్యే కాంగ్రెసు కావటం చేత బిఆర్ యస్ పార్టీ కార్యకర్తలు ఎటువంటి పథకాలు అందకుండా నష్ట పోయారని ఈసారి అయిన ఎమ్మెల్యే గెలిపించికోవాలని రాత్రి పగలు కష్ట పడి గెలిపిస్తే ఈరోజు వారికి మొండి చెయ్యి చూపించి ఎలక్షన్ లోతెల్లం వెంకట్రావు ను ఓడించాలని నిరంతరం కష్ట పడ్డ కాంగ్రెసు పార్టీ వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇల్లు కేటాయింపులు జరిగాయి మీ గెలుపుకు కృషి చేసి అహర్నిశలు కష్టపడ్డ కార్యకర్తలను మరియు సామాన్య ప్రజలను కాదని మీ ఓటమికి తీవ్రంగా కృషిచేసిన నాయకులకు వారు చెప్పిన వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయింపులు చేశారు మిమ్మల్ని గెలిపించి మీ ద్వారా పార్టీ లకు అతీతంగా అర్హులకు న్యాయంగా ప్రభుత్వ పథకాలు అందుతాయి అని ఆశించి న బి ఆర్ఎస్ కార్యకర్తలకు మండల ప్రజలకు తీవ్రంగా అన్యాయం చేశారన్నారు. ఇచ్చే ప్రభుత్వ పథకాలు అధికారుల ద్వారా ఎవరు ఇల్లు లేని వారు ఎవరు బీద ఎవరూ అని విచారణ జరిపి ఎంపిక చేయాలని అన్నారు కాని కాంగ్రెసు పార్టీ విధానం వలన అసలైన లబ్ధిదారులకు నష్టం జరుగుతుందని తెలిజేసారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో నైపుణ్యాభివృద్ధి కొత్త కోర్సులతో దోస్త్ ఆన్లైన్ అడ్మిషన్లు ప్రారంభం..

భద్రాచలం మే 5 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో 2025-26 సంవత్సరానికి గాను డిగ్రీలో అడ్మిషన్లు పొందుట కొరకు దోస్త్ ఆన్లైన్ అడ్మిషన్లు ప్రారంభమైనవి అని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాల గత సంవత్సరం నాక్ "ఏ"గ్రేడ్ తో పాటుగా అటానమస్ హెూదా పొందిన జిల్లాలోనే ఏకైక కళాశాల అని ఆమె తెలిపారు. కళాశాలలో సాంప్రదాయ కోర్సులు అయినటువంటి బిఏ బీకాం బీఎస్సీ బీఎస్సీ లైఫ్ సైన్స్ వంటి వాటితో పాటుగా ఈ సంవత్సరం నైపుణ్య అభివృద్ధి కొత్త కోర్సులను ప్రవేశ పెట్టడం జరిగిందని దానిలో భాగంగా బీకాంలో ఈ కామర్స్ ఆపరేషన్స్, బిఏ లో కంటెంట్ మరియు క్రియేటివ్ రైటింగ్, బిఎస్సి లో హెల్త్ కేర్ మేనేజ్మెంట్ అండ్ ఫార్మాసిటికల్ మ్యానుఫ్యాక్చరింగ్ మరియు క్వాలిటీ వంటి కోర్సులను ఈ సంవత్సరము కొత్తగా ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. ఈ కోర్సులను గౌరవ కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ శ్రీ దేవసేన ఐఏఎస్ ఆదేశానుసారం ఈ సంవత్సరం ప్రవేశపెట్టడం జరిగిందని ఆమె స్పష్టం చేశారు. ఈ కొత్త కోర్సులకు ఫీజులను ప్రభుత్వం భరిస్తుందని విద్యార్థులు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని ఈ కొత్త కోర్సుల ద్వారా విద్యార్థుల్లో మంచి నైపుణ్యాభివృద్ధి సాధించటంతో పాటుగా ఉపాధి అవకాశాలు కూడా ఎక్కువగా లభిస్తాయని అన్నారు. అదేవిధంగా కళాశాలలో ఎన్ సి సి యూనిట్ మరియు ఎన్ఎస్ఎస్ లో రెండు యూనిట్లు ఉన్నాయని విద్యార్థులు ఎన్సిసిలో ఎన్ఎస్ఎస్ లో జాయిన్ అయిన తర్వాత వారి ప్రతిభను బట్టి సర్టిఫికెట్ పొందిన తర్వాత వారికి ఉద్యోగ ఉద్యోగాలలో మంచి వెయిటేజ్ లభిస్తుందని తెలియజేశారు. కళాశాలలో అనుభవజ్ఞులైనటువంటి పీహెచ్డీ నెట్ సెట్ అర్హతలు కలిగినటువంటి అధ్యాపక బృందము కలిగి ఉన్నామని అన్నారు. విశాలమైనటువంటి తరగతి గదులు, మంచి క్రీడా ప్రాంగణము, పచ్చని చెట్లతో ఆహ్లాదకరమైనటువంటి వాతావరణంతో పాటు,ప్రతి క్లాసులో స్మార్ట్ బోర్డ్ గ్రీన్ బోర్డుతో పాఠాలను చెప్పడం జరుగుతుందని, అదేవిధంగా కళాశాలలో 30 లక్షల విలువ చేస్తే కంప్యూటర్ ల్యాబ్,అధునాతన సౌకర్యాలు కలిగినటువంటి కళాశాల డిజిటల్ లైబ్రరీ, ఆర్వో వాటర్ ప్లాంట్, విశాలమైనటువంటి సెమినార్ హాలు కలిగి ఉందని స్పష్టం చేశారు. వివిధ రకాల ఎక్విప్మెంట్ కలిగిన సైన్స్ ప్రయోగశాలు కూడా కలిగి ఉన్నామని తెలిపారు. ఈ సంవత్సరం






కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులు జాతీయస్థాయిలో యూనివర్సిటీ స్థాయిలో లాన్ టెన్నిస్ వాలీబాల్ మరియు కిక్ బాక్సింగ్ వంటి పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి కళాశాలకు మంచి పేరు తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఈ సంవత్సరం జిల్లా క్రీడా శాఖ నుండి కళాశాలకు దాదాపుగా మూడు లక్షల విలువ చేసేటువంటి క్రీడా సామాగ్రి జిల్లా కలెక్టర్ గారి చేతులమీదుగా అందుకోవడం జరిగిందని, ఈ సంవత్సరం రెండు లక్షల విలువ చేసే రైఫిల్ షూట్ పరికరాలను బాలబాలికల కోసం అందించడం జరుగుతుందని తెలిపారు, ఈ సంవత్సరము బాలికల కొరకు అన్ని వసతులతతో కూడినటువంటి చక్కని ఇంటిగ్రేటెడ్ హాస్టల్ భవంతిని కూడా కళాశాలలోనే నిర్మించడం జరుగుతుందని ఇది చుట్టుపక్కల ఉన్నటువంటి పేద విద్యార్థులకు ముఖ్యంగా బాలికలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆమె తెలియజేశారు. ఇంత మంచి సౌకర్యాలు కలిగినటువంటి జిల్లాలోనే మొట్టమొదటి అటానమస్ మరియు ఏ గ్రేడ్ కళాశాల అయినటువంటి మన కళాశాలలో తల్లిదండ్రులు ఆలోచించి తమ పిల్లలకు బంగారు భవిష్యత్తును అందించడం కోసం తప్పనిసరిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ లోనే జాయిన్ చేయాలని ఆమె కోరారు. దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని ఈనెల 21 వరకు చివరి గడువు కాబట్టి అందరూ కూడా తప్పనిసరిగా కళాశాలకు విచ్చేసి కళాశాల దోస్త్ కోఆర్డినేటర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కోటగిరి రాంబాబు సంప్రదించగలరని ఆమె కోరారు. అడ్మిషన్ల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి పద్మ-9247864403, దోస్త్ కోఆర్డినేటర్ కోటగిరి రాంబాబు-9550836631.

# ఘనంగా ఎమ్మెల్యే పాయం జన్మదిన వేడుకలు





### - కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,అభిమానులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మే 6 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,అభిమానుల సమక్షంలో ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు, అభిమానులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం పలువురు రక్తదానం చేశారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలు తనపై చూపించిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు జన్మదిన వేడుకలు సందర్భంగా రక్తదానం చేసిన అభిమానులకు, నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులకు, మహిళ నాయకులకు,అనుబంధ సంఘాల నాయకులకు, ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల నాయకులు,కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు, అభిమానులకు, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి టౌన్ అధ్యక్షులు, శివ సైదులు మహిళా మండల అధ్యక్షురాలు సౌజన్య అన్ని మండలాల మండల నాయకులు, అన్ని మండలాల యూత్ కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ ఉద్యోగుల యూనియన్ కు నూతన కార్యవర్గం ఏర్పాటు

**- అధ్యక్షులుగా కూరగాయల శ్రీనివాస్**
**- ఉపాధ్యక్షులుగా చంద్రగిరి శరత్,.వి రామ్ కిషన్ రావు, వాసాలమర్రి గోపి, పెంట శ్రీనివాస్**
**- ప్రధాన కార్యదర్శిగా వంశీ మోహన్**
**- కోశాధికారిగా గట్టు గౌతం**



వేములవాడ,మే 6,(నిజం చెపుతాం) శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లోని ఓపెన్ స్లాబ్ హాల్లో యూనియన్ మీటింగ్ ఏర్పాటు చేసి ఆలయ ఉద్యోగుల యూనియన్ కు గాను నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడమైనది. నూతన కార్యవర్గం వివరములు ఈ క్రింది ప్రకారంగా కలవు. అధ్యక్షులుగా కూరగాయల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా చంద్రగిరి శరత్, వి.వి రామ్ కిషన్ రావు, వాసాలమర్రి గోపి, పెంట శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శిగా వంశీ మోహన్,కోశాధికారిగా గట్టు గౌతం,సహాయ కార్యదర్శులుగా పూజిత, సుశీల్, టి సంతోష్,ఆర్గనైజింగ్ సెక్రటరీగా బొడుసు మహేష్,ప్రచార కార్యదర్శిగా సగ్గు దిలీప్,గౌరవ సలహాదారులుగా బ్రహ్మన్న గారి శ్రీనివాస్, వెల్ది సంతోష్ మరియు కే వెంకటయ్యలు.కార్యవర్గ సభ్యులుగా ఎం వెంకటలక్ష్మి, గోపన్నగారి శివప్రసాద్, గూడూరి సందీప్, ఎస్ కుమార్, నరాల రాజు, నారవేణి రాజు, ఆరెల్లి రాకేష్, డి మమత, జె కిష్టయ్య ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.నూతన కార్యవర్గానికి ఉద్యోగులందరూ శుభాకాంక్షలు తెలిపారు మరియు ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు కూరగాయల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన ప్రతి సమస్యను సొంత సమస్యగా భావించి నెరవేర్చే దిశగా ఈ యూనియన్ పని చేస్తుందని, యూనియన్ కు ఉద్యోగులందరూ పూర్తి సహకారం అందించాలని కోరారు.

# జర్నలిస్టులందరికి ఇంటి స్థలంతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి...

**- సీనియర్ జర్నలిస్ట్ బేతమళ్ళ సహదేవ్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 6, (నిజం న్యూస్).జర్నలిస్టులందరికీ ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సీనియర్ జర్నలిస్ట్ బేతమల్ల సహదేవ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం కొరవి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న అర్హులైన నిరుపేద జర్నలిస్టులందరికీ గత ప్రభుత్వాలు ఇంటి స్థలంతో పాటు గృహాలు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీలు తుంగలో తొక్కాయని అన్నారు. గత ప్రభుత్వం అర్హులైన ప్రతి జర్నలిస్ట్ కు ఇంటి స్థలంతో పాటు డబుల్ బెడ్రూం ఇస్తామని కాలయాపన చేసి జర్నలిస్ట్ లను మోసం చేసిందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన జర్నలిస్ట్ లందరికీ ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అయన కోరారు. గత ప్రభుత్వంలో ఇంటి స్థలంతో పాటు డబుల్ బెడ్రూం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని శ్రీ వీరభద్రస్వామి ఆలయం ముందు ఆందోళన చేయడం జరిగిందన్నారు. ఆ క్రమంలో రాంచంద్రునాయక్ సంఘీభావం తెలిపిన అయన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి డోర్నకల్ నియోజకవర్గంలో గెలుస్తే ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. శ్రీ వీరభద్రస్వామి ఆశీస్సులతో ఎమ్మెల్యే గా గెలుపొందిన డా. రాంచంద్రునాయక్ ఇచ్చిన హామీ మేరకు జర్నలిస్టులందరికీ ఇంటి స్థలం తో పాటు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి జర్నలిస్టులను ఆదుకోవాలని సహదేవ్ కోరారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్ట్ అనుగోజు పూర్ణచందర్రావు, గండమాల రోషయ్య, పొన్నెబోయిన వెంకన్న, కమాటం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ రోడ్డు విస్తరణ, భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

**- 50 ఏండ్లుగా రోడ్డు విస్తరణకు నోచుకోలేదు**
**- పనులు కచ్చితంగా పూర్తి చేస్తాం**
**- వేములవాడ ఆలయ మార్గంలో పరిశీలన**
**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



వేములవాడ,మే 6,(నిజం చెపుతాం)వేములవాడ పట్టణంలోని మూలవాగు నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ కోసం భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే మార్గంలో రోడ్డు విస్తరణ, భూ సేకరణ పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ,వేములవాడ పట్టణంలో 80 ఫీట్ల రోడ్డుకు మార్కింగ్ చేయడంతో పాటు, 350 కుటుంబాలకు నష్టపరిహారం కింద గజానికి 30 వేల రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ తెలిపారు. అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని పేర్కొన్నారు. వేములవాడ పట్టణంలో 50 ఏండ్లుగా రోడ్ల విస్తరణ పనులకు ఆటంకాలు ఎదురవుతున్నాయని గుర్తు చేశారు. ఈసారి కచ్చితంగా 80 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు కొనసాగిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. నష్టపరిహారం కింద 47 కోట్ల 80 లక్షల రూపాయలు కలెక్టర్ ఖాతాలో జమ అయ్యాయని వెల్లడించారు. నిర్వాసితులందరికీ ప్రభుత్వం నష్ట పరిహారం అందజేస్తుందని తెలిపారు.వేములవాడ ఆలయం వద్ద రోడ్డు విస్తరణ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, వీటికి అవసరమైన భూసేకరణ చేసేందుకు తొలగించాల్సిన సర్వే చేసి త్వరగా అందించాలని సూచించారు. విధుల్లో అలసత్వం వహించిన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. 315 ఇండ్ల నిర్మాణాల ప్రతిపాదనలను 4 టీం ల ఇంజనీరింగ్ అధికారుల ద్వారా ఇప్పటి వరకు 257 ఇండ్లకు సంబంధించిన సర్వే పూర్తి చేసినట్లు, మిగిలినవి వీలైనంత త్వరగా అందిస్తామని అధికారులు తెలిపారు. భూ సేకరణ చట్టం 2013 సెక్షన్ 12 ప్రకారం భూసేకరణ నిమిత్తం సర్వే చేసే పూర్తి అధికారాలు తమకు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. చట్టంపై అధికారులు అవగాహన పెంచుకొని వారంలో మొత్తం భూ సేకరణ సర్వే పొరపాట్లు జరగకుండా పూర్తి చేసి ప్రతిపాదనలు అందిస్తే వెంటనే అవార్డులు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధాబాయి, మున్సిపల్, ఆర్ అండ్ బి, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన పట్టణ బీజేపీ అధ్యక్షులు గూడూరు సందీప్



నర్సంపేట నియోజకవర్గఇంచార్జి మే 6(నిజం న్యూస్) నర్సంపేట పట్టణ నూతన సీఐగా పదవి బాధ్యతలను చేపట్టిన లేతాకుల రఘుపతి రెడ్డి గారిని నర్సంపేట పట్టణ బీజేపీ పార్టీ బృందంతో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన నర్సంపేట పట్టణ బీజేపీ అధ్యక్షులు గూడూరు సందీప్ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న) జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్, నర్సంపేట రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, బిజెపి నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత సీనియర్ నాయకులు దుగ్యాల సమ్మయ్య, మల్యాల సాంబమూర్తి, కుంభం కోమల్ రెడ్డి, పోనుగోటి రవీంద్ర చారి, నూనె రంజిత్,బుసాని సుదర్శన్,బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్,వరంగంటి రాజ్ కుమార్, కాసుల నాగేంద్రబాబు, కార్యదర్శి సామల ప్రవీణ్ కుమార్, చేను నరేష్,వేల్పుల విక్రం బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ ఉపాధ్యక్షుడు కొంకిసా విగ్నేష్ గౌడ్, శ్రీనివాస్, బీజేవైఎం కార్యదర్శి చిలువేరు అన్వేష్, చొప్పరి రాజేష్, బట్టు మదన్, తండా శ్రీనాథ్, దుంకోజు మహేష్, తదితరులు పాల్గొన్నారు..

# ఓంకార్ శత జయంతి గోడ పత్రికల ఆవిష్కరణ



నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి మే 6(నిజం న్యూస్)ఎం సి పి ఐ (యు) నర్సంపేట పార్టీ కార్యాలయం ఓంకార్ భవన్ లో డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ ఆధ్వర్యంలో అమరజీవి మద్ది కాయల ఓంకార్ శతజయంతి ఉత్సవాల గోడ పత్రికలను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ గారు హాజరై మాట్లాడుతూ.. అమరజీవి మద్ధికాయల ఓంకార్ తన జీవిత కాలమంతా బడుగు బలహీన వర్గాల సామాజిక అభివృద్ధి కోసం నిత్యం పోరాటాలను కొనసాగించారని, వారి పోరాట ఫలితాలే నేడు తెలంగాణప్రభుత్వం చేపట్టిన కుల గణన అని, బీసీలకు చట్ట సభలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ముందుకు రావడం,ఓంకార్ గారు చేసిన సామాజిక వర్గ పోరాటాలే కారణమని అన్నారు. మే 12వ తేదీన మచ్చాపూర్ వద్ద ఏర్పాటుచేసిన ఓంకార్ గారి స్మారక స్తూపం వద్ద అసెంబ్లీ టైగర్ మద్ది కాయల ఓంకార్ గారి శత జయంతి ప్రారంభ సభ ఉంటుందని, అట్టి సభను విజయవంతం చేయడానికి విద్యార్థులు యువకులు, సామాజిక ఉద్యమ కారులు, ఓంకార్ గారి అభిమానులు వేలాదిగా తరలి రావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నాగెల్లి కొమురయ్య, కుసుంబ బాపురావు, కన్నం వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు, కేశెట్టి సదానందం, గాజుల వెంకటయ్య, ఎం.డి. మాశుక్, మార్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి ఏఐటీయూసీ

**- పరిశ్రమల యాజమాన్యాలు కార్మికుల శ్రేయస్సుకే సమ్మెకు సహకరించండి**



కాకినాడ,మే 6 (నిజం ప్రతినిధి): దేశవ్యాప్తంగా మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు అందిస్తున్న ఏఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, కాకినాడ రూరల్ కార్యదర్శిటీ.అన్నవరం లు. తోకల ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మే 20వ తేదీన కార్మిక సంఘాల పిలుపుమేరకు సార్వత్రిక సమ్మె జరగనున్నదని,ఈ సమ్మెలో ప్రధాన డిమాండ్స్ గా కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలని, కార్మికుల హక్కులు పొందేందుకు కార్మిక చట్టాలు అమలు చేయాలని, కార్మిక సంఘాలు లేవనెత్తుతున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, ఈ సమ్మెకు కాకినాడ జిల్లాలో ఉన్న పరిశ్రమ,పారిశ్రామిక సంస్థ, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో పనిచేస్తున్న కార్మిక ఉద్యోగులు శ్రేయస్సు కొరకే మే 20న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సహకరించాలని, ఆరోజు సెలవు దినంగా ప్రకటించాలని, కనీస వేతనాలు 35 వేల రూపాయలు అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాడ్యుటి బోనస్ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పని గంటల్లో మార్పు లేకుండా ఎనిమిది గంటల పని దినాలు అమలు చేయాలని, మే 20వ తేదీన కాకినాడ జిల్లాలో ఉన్న అన్ని పరిశ్రమలకు సెలవు ప్రకటించాలని %ణూా××జ% జోనల్ ఆఫీసులో డిపిఓ గారికి వినతి పత్రం అందజేశామని ప్రసాద్ అన్నారు. రూరల్ కార్యదర్శి అన్నవరం మాట్లాడుతూ కాకినాడ రూరల్ లో పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులందరూ మే 20వ తేదీన ఉదయం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్దకు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యల పరిష్కరించేందుకు ఏఐటియుసి ఆధ్వర్యంలో ఎన్నెన్నో పోరాటాలు నిర్వహిస్తున్నామని, ఇప్పటికే స్థానికులకు పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు లేక వలసలు వెళుతున్నారని, కాకినాడ జిల్లాలో ప్రతి పరిశ్రమల్లో మొదటి ప్రాధాన్యతగా స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, పరిశ్రమలు పేరుతో భూ కబ్జా చేసిన దళారులపై కేసులు నమోదు చేయాలని, పరిశ్రమల నిర్వహించలేని వారిపై కఠినంగా శిక్షించి వారి వద్ద భూమిని ప్రభుత్వం స్వాధీనంలో చేసుకోవాలని, పరిశ్రమల్లో కార్మికులకు ఉపాధి కల్పించిన వారికే ప్రభుత్వ భూమి కేటాయించాలని, కాకినాడ రూరల్ లో పరిశ్రమలన్నిటిలో పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని ఆయన అన్నారు.

# స్పోర్ట్స్ మెటీరియల్ అందజేత...



మహబూబాబాద్, మే.6 టౌన్ రిపోర్టర్ ( నిజం న్యూస్)స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారు జిల్లాలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో సమ్మర్ క్యాప్స్ కు స్పోర్ట్స్ మెటీరియల్ పంపటం జరిగింది,అందులో మంగళ వారం జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో గారు అట్టి స్పోర్ట్స్ మెటీరియల్ ను ఇనుగుర్తి క్యాంపుకు వాలీబాల్ గార్ల క్యాంపుకు బాస్కెట్ బాల్ స్పోర్ట్స్ మెటీరియల్ క్యాంప్ ఇంచార్జ్ లకు అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సర్వీసులు క్రీడాదికారి జ్యోతి క్యాంప్ ఇంచార్జ్ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక ప్రకారం పనులు చేపట్టండి

**- హౌసింగ్ డిఈ కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి**

నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (కాకినాడ జిల్లా): కాకినాడ జిల్లా, పెదపూడి మండలంలో మంగళవారం హౌసింగ్ డిఈ శ్రీ కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి, హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో ఎంఎస్ఎన్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని గల 18 గ్రామాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తో హౌసింగ్ నిర్మాణాల స్థితి గతుల గురించి రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. హౌసింగ్ డిఈ ప్రతి గ్రామం నుండి ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ఆయా గ్రామాల యొక్క స్థితి, నిర్మాణాల స్థాయి, ఏ స్టేజిలో ఉన్నాయో, ఎందుకు నిర్మాణం మందకొడిగా కొనసాగుతుందో ఇంజనీరింగ్ అసిస్టెంట్ నుండి తెలుసుకుని టార్గెట్లను వారం రోజుల్లోగా పూర్తి చేయాలని, లబ్ధిదారులందరికి పూర్తి అవగాహన కల్పించాలని చెప్పారు. హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఎన్ఆర్ఈజీఎస్ స్కీం లో 90 రోజుల్లో వినియోగదారులకు సేవలు అందించే విధంగా కృషి చేయాలని వారికి సూచించారు. పెదపూడి మండలం లో ఉన్న లేఔట్ లో ఇండ్లు త్వరగా నిర్మించుకునేలా లబ్ధిదారులను చైతన్యం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. డిప్యూటీ ఎంపీడీవో ఎంఎస్ఎన్ రెడ్డి ఇంజనీరింగ్ తో మాట్లాడుతూ మల్టీ టాస్కర్ విభేద డిపార్ట్మెంట్ల నుండి ఉన్నప్పటికీ, ప్రాతినిధ్యం అనుసరించి ప్రణాళిక ప్రకారం ఆ పనులను చక్కబెట్టి నూటికి నూరు శాతం ఫలితాలను ప్రభుత్వానికి అందజేసి ప్రజల మన్ననలు పొందాలని తెలియజేశారు. అంశాలవారీగా రివ్యూ చేయడంలో వెనకబడిన వీరి యొక్క టార్గెట్లను పూర్తిచేయటంలో గ్రామపంచాయతీ సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది సహకారం ఇస్తారని ఆయన సమావేశంలో తెలియజేశారు.

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మూఢనమ్మకాలపై అవగాహనా సదస్సు



నర్సంపేట నియోజకవర్గఇంచార్జి మే 6(నిజం న్యూస్)జన విజ్ఞాన వేదిక తెలంగాణ వరంగల్ జిల్లా కమిటీ వారి ఆధ్వర్యంలో సంజీవని ఆశ్రమం నర్సంపేటలో విద్యార్థిని విద్యార్థులకు సమ్మర్ క్యాంపు నిర్వహణ లో భాగంగా మిమిక్రీ ప్రదర్శనతో కడుపుబ్బ నవ్వించడం తో పాటు నాలుగు రోజులుగా మూఢనమ్మకాలకు మూఢవిశ్వాసాలకు, బాబాలు స్వామీజీలు చేసే మోసాలపై అవగాహన కలిగించడం జరిగింది, సమాజ హితం కోరుతూ ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలలో తన వంతుగా జన విజ్ఞాన వేదిక ద్వారా పాలుపంచుకోవడం జరుగుతుంది అని మిమిక్రీ కళాకారులు,సామాజిక చైతన్య కార్యకర్త, షేక్ బాబర్ అన్నారు.

# బాల వికాస సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**- సెంటర్ కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర**
**- నిరుపేద వృద్ధులకు వీల్ చైర్స్ పంపిణీ**

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ మే 06 నిజం న్యూస్ బాల వికాస సంస్థ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సంస్థ సెంటర్ కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర అన్నారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని బాల వికాస కార్యాలయంలో అమెజాన్ కంపెనీ వారు అందించిన వీల్ చైర్స్ ను బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంధసిరి ఉపేంద్ర మాట్లాడుతూ కాళ్లు లేక పూర్తిగా నడవలేని స్థితిలో ఉన్న రెండు గ్రామాలకు చెందిన నిరుపేద వృద్ధులకు వీల్చర్స్ అందించినట్లు ఆమె తెలిపారు. బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో గ్రామాలలో అనేక సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సెంటర్ సహా కోఆర్డినేటర్ జుజారి ఉపేంద్ర, మూడు వినోద, రాజబాబు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంజెపి ఇంటర్మీడియట్ డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

**- ఎంజెపి పాఠశాల జిల్లా కన్వీనర్ బియ్యని సుజాత.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 6(నిజం చెపుతాం న్యూస్) : విద్యార్థుల పై చదువుల కోసం ఇంటర్మీడియట్ డిగ్రీ ప్రవేశ సీటు పొందేందుకు దరఖాస్తులను కోరడం జరుగుతుందని , మహబూబాబాద్ జిల్లా మహాత్మ జ్యోతిబాపూలే(ఎం జె పి)పాఠశాల జిల్లా కన్వీనర్ బియ్యని సుజాత ఒక ప్రకటనలో కోరారు. ఇంటర్మీడియట్ డిగ్రీ ప్రవేశ అవకాశాలను వచ్చే నెల మే 12 వరకు విద్యార్థులు సద్వినియోగం చేసుకొని దరఖాస్తులుఅందజేయాలని పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఇంటర్మీడియట్, డిగ్రీ అడ్మిషన్స్ కోసం దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని, ఇలాంటి మంచి అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగపర్చుకోవాలన్నారు. మహబూబాబాద్ జిల్లాలో ఐదు ఇంటర్మీడియట్ కాలేజీలు ఒక డిగ్రీ కాలేజీ లలో వివిధ గ్రూపులలో అడ్మిషన్లు, ఇతర ఒకేషనల్ కోర్సులు అడ్మిషన్స్ అందుబాటులో ఉన్నాయని జిల్లా కన్వీనర్ బియ్యని సుజాతతెలిపారు.ఎం జె పి లో చదివిన విద్యార్థులు కేవలం ప్రిన్సిపాల్ కి ఒక అర్జీ పెట్టుకుంటే సరిపోతుందని, ఇతర పాఠశాలలో 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు %ఎయిజ్ఎిఎషతీవఅర్.వశ్రీఖఅస్త్రుఖు.స్త్రశీజ.ఱఅ% లో అప్లికేషన్ పెట్టుకోవాల్సి ఉంటుందని వారువివరించారు. ఈ అవకాశం మే 12 వరకు అవకాశం ఉందని, దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా కూడ దరఖాస్తు చేసుకోవచ్చని వారు పేర్కొన్నారు.

# నేడే మంత్రి పొంగులేటి ఏజెన్సీ మండలాల్లో పలు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు



**- జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) మే6 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లాలోని వాజేడు, వెంకటాపూరం మండలాల్లో బుధవారం పర్యటించి పలు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాల కార్యక్రమాలలో పాల్గొననున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.వాజేడు, వెంకటాపురం మండలాల్లో మంత్రి పర్యటన ప్రదేశాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం పరిశీలించారు. బుధవారం ఉదయం వాజేడు మండలం టేకులగూడెం, నాగారం, ఎజ్జర్లపల్లి, వెంకటాపురం మండలం వెంకటాపురం, పాత్రపురం గ్రామాలలో మంత్రి పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేయనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమాలలో పంచాయితి రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపి డి ఓ లు, ఎం పి ఓ లు, సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం గోవిందా ?...

**- నిరుద్యోగులకు షాక్ ఇచ్చిన కాంగ్రెస్ సర్కార్**
**- రాజీవ్ యువ వికాసం పథకానికి సిబిల్ స్కోర్ కొర్రీలు..**
**- పళ్లెంలో అన్నం పెట్టి మూతికి దస్తి కట్టినట్లు ఉంది ప్రభుత్వ%శీ %ఈ పథకానికి సిబిల్ స్కోర్ పెట్టడం.**
**- కోట్ల రూపాయలు బ్యాంకులను మించిన వారికి ఏ సిబిల్ స్కోర్ అడ్డం వచ్చింది.**
**- నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాస్ పథకం పెట్టి సిబిల్ స్కోర్ పెట్టడం వలన కాంగ్రెస్ కార్యకర్తలు రాష్ట్రవ్యాప్త విమర్శలు చేస్తున్నారు.**
**- ఉన్నవారికి అడ్డం రానీ సిబిల్ స్కోర్ నిరుద్యోగులకు శాపంగా మారింది.**
**- ఇకనైనా కాంగ్రెస్ లోని పెద్దలు రాజు యువ వికాస్ పథకానికి అప్లై చేసుకుని నిరుద్యో గ యువ సిబిల్ స్కోర్ లేకుండా తీసివేస్తే బాగుంటుందని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.**
**- ప్రభుత్వంలో కాంగ్రెస్ అంటే పడని కొందరు పెద్దలు రాజీవ్ యువ వికాస్ పథకానికి సిబిల్ స్కోర్ పెట్టడం కాంగ్రెస్ పార్టీని నష్టపరచడానికి అని కార్యకర్తలు విమర్శిస్తున్నారు.**
**- ఆందోళనలో దరఖాస్తుదారులు**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 6, (నిజం చెబుతాం న్యూస్)తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం కల్పించడం కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధిని కల్పించడం కోసం రేవంత్ సర్కార్ తీసుకువచ్చిన ఈ పథకంలోదరఖాస్తుదారులు అందరు తమకు లబ్ది జరుగుతుందని భావిస్తున్నారు.అయితే ఇదే సమయంలో రాజీవ్ యువ వికాసం పథకం కోసం అప్లై చేసుకున్న వారికి ఒక షాకింగ్ న్యూస్ వెలుగులోకి వచ్చింది. రాజీవ్ యువ వికాసంలో దరఖాస్తు చేసుకున్న వారికి 50 వేల నుంచి నాలుగు లక్షల వరకు సబ్సిడీతో కూడిన రుణాలను బ్యాంకులు మంజూరు చేయవలసి ఉంది. జూన్ రెండవ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా లబ్ధిదారులకు రుణాలను మంజూరు చేయాలని ప్రభుత్వ లక్ష్యంగాపెట్టుకుంది.తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి కొత్త మార్గదర్శకాలువెల్లడయ్యాయిఈ పథకానికి దరఖాస్తు చేసే అభ్యర్థుల సిబిల్ స్కోర్‌ను ప్రాధాన్యతగా పరిగణించనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. గతంలో తీసుకున్న లోన్లను సమయానికి తిరిగి చెల్లించకపోయిన వారిపై నెగెటివ్ మార్క్ పడే అవకాశం ఉంది. అందువల్ల పథకానికి అర్హత కొరకు మంచి క్రెడిట్ హిస్టరీ ఉండటం చాలా అవసరం. ఇప్పటికే దరఖాస్తు చేసిన అభ్యర్థుల బ్యాంక్ లోన్ హిస్టరీ, సిబిల్ స్కోర్ వివరాలను సేకరించేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. బ్యాంకుల సహకారంతో ఈ సమాచారం సేకరించబడనుంది.రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు వర్తింపజేయలంటే ప్రధానంగా సిబిల్ స్కోర్‌ను



చూడనున్నారు. గత 5 సంవత్సరాలుగా కార్పొరేషన్ల నుంచి రుణాలు తీసుకున్నారా?, అ కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారా? అనే విషయాలను దరఖాస్తుల పరిశీలనలో తేల్చనున్నారు. అంతకు ముందు ప్రభుత్వం నుంచి రాయితీ రుణాలు పొందితే దరఖాస్తులను తిరస్కరించే అవకాశం ఉంది. నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా పథకం ప్రారంభించిన ప్రభుత్వం అర్హులైన వారికి అందించాలని ప్రభుత్వానికిదరఖాస్తుదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీని నష్టపరచడానికి ప్రభుత్వంలోని కొందరు ఈ సిబిల్ స్కోర్ ను పెట్టినట్లు కాంగ్రెస్ కార్యకర్తలు విమర్శిస్తున్నారు. బ్యాంకుల్లో కోట్లాది రూపాయలను తీసుకొని బ్యాంకులను ముంచిన వారికి సిబిల్ స్కోర్ అడ్డం రాదా? పని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. ఈ పరిస్థితి ఇలాగే ఉంటే రాబోయే ఎలక్షన్లలో నిరుద్యోగులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేసే అవకాశం ఉ ంటుందని కాంగ్రెస్ పార్టీలోనే కొందరు సీనియర్ నాయకులు అనుకుంటున్నారు. ఇకనైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ పథకానికి సిబిల్ స్కోర్ ను తీసివేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# వందేళ్లుగా ఎవరూ చేయని కుల గణనను రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టింది....

**- రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టి న ఈ సాహసవంత మైన కుల గణనన నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన ను చేపట్టింది.**
**- ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో చిల్లిగవ్వలేదు. ఇచ్చే వాళ్ళు కూడా ఇవ్వడం లేదు. అన్నదాని గురించి కొన్ని పార్టీలు, సంఘాలు చేసిన వ్యాఖ్యలను రావూరి రామచంద్ర ఖండించారు.**
**- వాస్తవాలను ప్రజలకు చెప్పడంలో తప్పేముంది.**
**ఒక ఇంటిని నడపాలంటే ఒక తండ్రి ఎంతో కష్టపడతారని, ఒక రాష్ట్రాన్ని నడిపే ముఖ్యమంత్రి పరిస్థితి ఎలా ఉంటుంది.**
**- గత ప్రభుత్వం ఖజానాలో ఉన్న మొత్తం ఊడ్చిపెట్టుటమే కాక, అధిక మొత్తంలో అప్పులు చేసి ప్రస్తుత ప్రభుత్వం పై భారం వేసింది అని అన్నారు.**
**- ఇలాంటి పరిస్థితుల్లో కూడా కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించడం చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతుందని అన్నారు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 6, (నిజం న్యూస్)మన్మోహన్ సింగ్ ప్రభుత్వం 2011లో సేకరించిన కుల గణన వివరాలను నరేంద్ర మోదీ ప్రభుత్వం బయట పెట్టలేదు అని అని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఇల్లందు ఏ బ్లాక్ అధ్యక్షుడు రావూరి రామచంద్ర య్య అన్నారు.కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేశారు. నాడు ప్రజల మనస్సులోని మాటను గ్రహించి కుల గణన చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. తాము అధికారంలోకి వస్తే కుల గణన చేపడతామని హామీ ఇచ్చారు అని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఇల్లందు ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రావూరి రామచంద్రయ్య అన్నారు.రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన చేపట్టింది.కుల గణనపై శాసనసభలో తీర్మానం చేశారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టినట్లే దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని రోడ్లపై మొదలు జంతర్ మంతర్ వరకు అక్కడి నుంచి పార్లమెంట్ వరకు ఆందోళనలు చేశాం.మా గళం వినిపించాం.కుల గణన చేపట్టాలని మేం జంతర్‌మంతర్ లో చేసిన ఆందోళనకు బీజేపీ తప్ప అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయి.మా డిమాండ్ మేరకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుల గణనతో వచ్చిన ఒత్తిడి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కుల గణనకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది అని రావూరి వీరయ్య అన్నారు.వందేళ్లుగా ఎవరూ చేయని కుల గణన తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టడంతో ఇప్పుడు కేంద్రం ఆ మార్గంలోకి వచ్చింది.కుల గణనలో తెలంగాణ మోడల్ దేశానికేరోల్మోడల్.తెలంగాణలో కుల గణన చేపట్టేందుకు మంత్రుల కమిటీని, నిపుణుల కమిటీనినియమించారు.మంత్రుల కమిటీ, నిపుణుల కమిటీ జిల్లా కేంద్రాలకు వెళ్లి ప్రజల డిమాండ్లను విన్నది.ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి కుల గణన ప్రక్రియపై 8 సార్లు స్వయంగా సమీక్ష నిర్వహించారు. అని రావూరి రామచంద్రయ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు అన్నారు.కుల గణనను పారదర్శకంగా.ఎటువంటి లోటపాట్లకు తావు లేకుండా నిర్వహించాం.90 వేలకుపైగా ఎన్యుమరేటర్ల ప్రతి ఇంటికి వెళ్లి సమాచారం సేకరించారు.ప్రతి పది ఎన్యుమరేటర్లపై ఒక సూపర్‌వైజర్నునియమించారు.దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం అని ఇల్లెందు ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రావూరి రామచంద్రయ్య అన్నారు. దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టడానికి అనేక సవాళ్లు ఉన్నాయి. ఉదాహారణకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో బీసీలు ఉన్న బోయలు కర్ణాటకలో ఎస్టీలుగా ఉన్నారు అని అన్నారు. తెలంగాణలో ఎస్టీలుగా ఉన్న లంబాడాలు మహారాష్ట్రలో బీసీలుగా ఉన్నారు. ఇలా వివిధ రాష్ట్రాల్లో వివిధ సమస్యలు ఉన్నాయి.కుల గణన చేపట్టేందుకు మంచి కసరత్తు చేయాలి. కేంద్ర మంత్రులతో కమిటీ వేయాలి.నిపుణుల కమిటీనినియమించాలి.దేశవ్యాప్త కుల గణనకు విధివిధానాలు (టర్మ్స్ ఆఫ్ రిఫరెన్సెస్) రూపొందించాలి.కులగణన విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి ఉన్న అనుభవాన్నికేంద్రం వినియోగించాలి.కుల గణనను సమాజ ఎక్స్‌రేగా రాహుల్ గాంధీ అభివర్ణించారు. అని రామచంద్ర అన్నారు. ఎక్స్‌రేను చూసిన తర్వాతే చికిత్స చేయగలం.కుల గణన దేశానికిఎక్స్రేలాంటిది. .పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు 400 సీట్లు ఇవ్వకపోవడం.కాంగ్రెస్ పార్టీ ఒత్తిడితోనే ఇప్పుడు కేంద్రంకులగణనకుఅంగీకరించింది.కుల గణనకు



కేంద్రం అంగీకరించడం రాహుల్ గాంధీ, ఆయన చేసిన జోడో యాత్ర ఫలితం.బీహార్ చేపట్టిన కుల గణనను కోర్టు తప్పుపట్టడంతో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆ రాష్ట్రం చేపట్టిన కుల గణన అశాస్త్రీయం అని చెప్పారు. తెలంగాణది కాదు అని రామచంద్రయ్య అన్నారు. గత ప్రభుత్వ%శీ% ఖజానాలో దమ్మిడి లేకుండా ఖజానాను ఖాళీ చేసి పైగా అప్పుల భారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై నెట్టిందని, ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు వాస్తవాలు చెబుతుంటే కారు కూతలు చూస్తున్న కొన్ని పార్టీలు సిగ్గుతో తలవంచుకోవాలని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రామచంద్రయ్య తీవ్రంగా విమర్శించారు. కొన్ని సంఘాలు గొొంతెమ్మ కోరికలు కోరుతూ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అబాసు పాలు చేయాలని చూస్తున్నా యని అన్నారు. ఒక ఇంటిని నడపాలంటే ఆ ఇంటి యజమాని ఎన్నో కష్టాలు పడాల్సి వస్తుంది. అని అంత మాత్రం కూడా ఈ సంఘాలకు తెలియదా అని రామచంద్రయ్య ఘాటుగా విమర్శించారు. రాజీవ్ యువ వికాసం పథకానికి సిబిల్ స్కోర్ లు పెట్టడం అన్యాయమని అసలే నిరుద్యోగ సమస్యతో కొట్టుమిట్టాడుతున్న రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల కొరకు ఒక పథకాన్ని ప్రవేశపెట్టి అట్టి పథకానికి సిబిల్ స్కోర్ పెట్టడం వలన నిరుద్యోగులు చాలా నష్టపోతారని సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయంలో మరొకసారి ఆలోచించాలని సిబిల్ స్కోర్ ను తొలగించాలని ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు.

# ప్రజలకు సమస్యగా మారిన పశువుల సంచారం



**- పట్టించుకోని కార్పొరేషన్ అధికారులు**
**- అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం.**

మచిలీపట్నం,మే 6,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో పశువుల సంచారం ప్రజలకు పెద్ద సమస్యగా మారింది.రహదారుల వెంబడి సంచారం చేస్తూ ప్రజలకు ఇబ్బంది పెడుతున్నాయి. ఒక ప్రక్క ట్రాఫిక్ సమస్యతో ప్రజలు అవస్థలు పడుతుంటే,మరోపక్క నడి రోడ్లపై అడ్డ దిడ్డంగా సంచరించే పశువులతో ప్రజలు నరకమే చూస్తున్నారు.వినడానికి,చూడటానికి ఇది వింతగా అనిపించినా కూడా పట్టణంలో సంచరించే పశువులతో ప్రజలు పడుతున్న బాధలు వర్ణనాతీతం.సందులు,గొందుల్లో పశువులు తిరుగుతుంటే కాస్త ఇబ్బందులు ఎదురైనా సర్దుకు పోవచ్చు.కానీ ప్రధాన రహదారుల పైనే తిష్టవేసి,మాకు ఎదురులేదు,తిరుగులేదు అనే విధంగా వుంటున్నాయి.పగలు,రాత్రి అన్న తేడా లేదు ఎప్పుడు పడితే అప్పుడు పట్టణంలోని రహదారులపై తిరుగుతూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నాయి.దశాబ్దాల తరబడి ఇదే తంతు.వీటి కారణంగా ట్రాఫిక్ ఇబ్బందులే కాకుండా,ప్రమాదాలు కూడా ఎక్కువగానే జరుగుతున్నాయి.అనేక మంది ప్రజలు పశువుల కారణంగా ప్రమాదాలకు గురై కాళ్ళు,చేతులు ఇరగ్గొట్టుకొని ఆసుపత్రుల పాలైన సంఘటనలు కో కొల్లలు.ముఖ్యంగా రాత్రివేళల్లో వీటి సంచారం ప్రమాదకరంగా మారింది.కొన్ని చోట్ల వీధి దీపాలు వెలగక పోతే చీకట్లో పశువులు కనపడక వాహనదారులు వాటిని గుద్దుకోని ప్రమాదాల బారిన పడ్డ సంఘటనలు అనేకం.ముఖ్యంగా చీకట్లో గేదల సంచారం కనపడటం చాలా వరకు కష్టమే.ఆవులు మాత్రం చీకట్లో కొద్దో గొప్పో కనపడతాయి.ఈ పశువుల సంచారం పట్టణంలో ప్రధానంగా పోర్టు రోడ్డు,చల్ల రాస్తా సెంటర్,బుట్టాయిపేట,ఇంగ్లీష్ పాలెం,బలరాముని పేట,బైపాస్ రోడ్డు,గొడుగుపేట,జవ్వారుపేట,రామానాయుడు పేట,ఈడేపల్లి,తదితర ప్రాంతాలలో ఎక్కువగా ఉంటోంది.పశువుల యజమానులు సైతం చాలా బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పశువులను మేపుకోవటానికి అవకాశాలు ఉన్నాకూడా,పాలు పిండుకొని వాటిని ఇష్టాను సారంగా రోడ్లపైకి వదిలేస్తున్నారు.పదులుసంఖ్యలో ఇవి రోడ్లపై పడుకోవటం లేదా రహదారులపై అడ్డ దిడ్డం గా నిలబడి ఉండటం చేస్తున్నాయి.నోరులేని జీవాలు కాబట్టి ప్రజలు సైతం ఏమి చేయలేక నోరుమూసుకుని వెళ్లి పోతున్నారు.ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తున్న పశువుల గురించి కార్పొరేషన్ అధికారులు తీసుకుంటున్న చర్యలు ఏమిటి అంటే సమాధానం వుండదు.ఎందుకంటే అధికారుల మాటలు ప్రకటనల వరికే పరిమిత మవుతున్నాయని ప్రజలు మండి పడుతున్నారు.కార్పొరేషన్ అధికారులు కాస్త శ్రద్ధ పెట్టీ రహదారులపై సంచ రించే పశువులను స్వాధీన పరుచుకుంటే చాలు ఆమరునిమిషంలో రాజకీయ పార్టీల నాయకుల నుండి వొత్తిల్లు రావటం జరుగుతుంది.ఆ వెంటనే పట్టుకున్న పశువులను తిరిగి వదిలేస్తున్నారు .ఈ విషయంలో పార్టీలకు అతీతంగా నాయకులు స్పందించటం విశేషం.ఇది అనాదిగా జరుగుతున్న తంతు. ఒక విధంగా పశువుల సంచారం అనేది సామాజిక సమస్యగా మారింది.అధికార యంత్రాంగం ఎన్ని హెచ్చరికలు చేసినా,ఎన్ని సార్లు చర్యలకు ఉపక్రమించిన కూడా ఫలితం ఉండటంలేదు.రాజకీయ నాయకుల జోక్యం లేనంతవరకు,పశువుల యజమానులలో సామాజిక స్పృహ రానంత వరకు బందరు ప్రజలకు ఈ తలానెప్పి తప్పదు.కార్పొరేషన్ అధికారులు కూడా ప్రకటనలకే పరిమితం కాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే కానీ ఈ సమస్యకు పరిష్కారం లభించే అవకాశం ఉండదని ప్రజలు పెదవి విరుస్తున్నారు.

# 2 నెలల బకాయి జీతాలు ఇప్పించండి

**- జిజిహెచ్ సూపరింటెండెంట్ కు శానిటేషన్ వర్కర్స్ వినతి**



కాకినాడజిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో (రామరాజు )మే 6:- కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి శానిటేషన్ వర్కర్స్ బకాయి ఉన్న 2 నెలల జీతాలు ఇప్పించాలని మంగళవారం మధ్యాహ్నం జి జి హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ విఠల్ కు సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సిఐటియు నగర నాయకులు పలివెల వీరబాబు, శానిటేషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సిహెచ్. విజయకుమార్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో 20వ తేదీ దాటిన తర్వాతనే జీతాలు చెల్లించడం పరిపాటిగా మారిపోయిందన్నారు. 2024 మే నెలలో కాంట్రాక్ట్ గడువు ముగిసినా జీతాలు పెంచకుండా పాత కాంట్రాక్ట్ నే కొనసాగిస్తూ వస్తున్నారని తెలిపారు. దీనివల్ల కార్మికులు నష్టపోవడం జరుగుతుందన్నారు. సకాలంలో జీతాలు చెల్లించక పోవడం వల్ల కార్మికులు అప్పుల పాలు అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సపరిండెండెంట్ వారు జోక్యం చేసుకొని బకాయి ఉన్న రెండు నెలల జీతాలు తక్షణమే కార్మికుల ఖాతాలకు చెల్లించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై సూపరింటెండెంట్ డాక్టర్ విఠల్ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జె. శేషు, జె. లక్ష్మీప్రియ, ఆర్. రమేష్, ఎస్.వాసు, బి. శ్రీకాంత్, కృష్ణ వేణి, సిహెచ్. పుష్ప, ఎం. కుమారి, రమణమ్మ, ముత్యాల రవి, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి వ్యాఖ్యలు విచారకరం...

**- పిఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుడితి ఉపేందర్ రెడ్డి**
**- తక్షణమే జెఎసి తో క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం జరపాలి.**

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ మే 06 నిజం న్యూస్ ఉద్యోగులు బోనసులడగట్లేదు,సంక్షేమ పథకాలు ఆపి జీతాలు పెంచమనట్లేదని మాకు రావాల్సిన డిఎలు ప్రకటించాలని,మేము దాచుకున్న జిపిఎఫ్ సొమ్ములే అవసరానికి మాకు ఇవ్వమని అడుగుతున్నామని మరిపెడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పిఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుడితి ఉపేందర్ రెడ్డి,మరిపెడ మండల అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రిటైరైన ఉద్యోగులకి రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం 14 నెలలుగా ఎదురుచూస్తున్నారని అవి ఈ ఆర్థిక సంవత్సరంలో క్లియర్ చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రిగారు ఇప్పుడు మాట మార్చి ప్రజల్లో ఉద్యోగులను పలుచన చేయడం విచారకరమని అన్నారు.ముఖ్యమంత్రి హోదాలో ఉండి చర్చలు సంప్రదింపుల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలి తప్ప కుటుంబం అంటూనే ఉద్యోగులను బజార్న పడేయడం సమంజసం కాదని అన్నారు.అక్టోబర్ 24 న జెఎసి ప్రతినిధులతో సమావేశమైన ముఖ్యమంత్రిగారు మూడు గంటల పాటు సమస్యలన్నీ ఓపికగా విన్నారని ఆర్థికేతర అంశాల పరిష్కారానికి క్యాబినెట్ సబ్ కమిటీని నియమిస్తామని, ఆర్థిక పరమైన అంశాలను వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఒక్కొక్కటిగా పరిష్కరించుకుందామని చెప్పారని ఆరు నెలలు గడుస్తున్నా క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశమే జరగలేదని జెఎసి ఇచ్చిన 57 డిమాండ్లలో 45 ఆర్థికేతర లేదా స్వల్ప ఆర్థిక భారం కలిగినవే ఉన్నాయని ఉద్యోగులతో సత్సంబంధాలు కొనసాగించాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంటే వెంటనే కాబినెట్ సబ్ కమిటీ లేదా ముఖ్యమంత్రి గారు జెఎసి ప్రతినిధులతో సమావేశం నిర్వహించి సమస్యలు పరిష్కరించాలి అని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రభుత్వం పట్ల ఉద్యోగుల్లో



విశ్వాసం నిలుపుకోవాలని కోరారు.ఈ సమావేశంలో పిఆర్టీయూ మరిపెడ మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ పిఆర్టీయూ బాధ్యులు వెరమరెడ్డి నర్సిరెడ్డి,దోమల లింగన్న,గండి కరుణాకర్, యాదగిరి,భరత్,హరి,వెంకటేశ్వర్లు,రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరుపు కున్న చత్రపతి సాహూ మహారాజ్ 103వ వర్ధంతి

**- ముఖ్య అతిథిగా హాజరైన పార్నంది రామయ్య. సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 6, (నిజం చెపుతాం న్యూస్).మహబూబాబాద్ నియోజకవర్గంలోనిగూడూరు మండల విద్యా వనరుల కేంద్రంలో చత్రపతి సాహు మహారాజ్ 103వ వర్ధంతిని సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు పార్నంది రామయ్య హాజరై మాట్లాడుతూ, భారతదేశ చరిత్రలో దళిత బహుజనుల బ్రాహ్మణుల పెత్తనం నుంచి విముక్తి చేయడానికి సైదాంతికంగా పాలనాపరంగా మహాత్మా జ్యోతిబాపూలే చత్రపతి శివాజీల వారసుడిగా కృషిచేసి భవిష్యత్తు భారతానికి సామాజిక న్యాయ ప్రజాస్వామిక తాత్విక పునాదిని ఏర్పరచి ప్రజల రాజుగా మిగిలిపోయిన మహనీయుడు రాజశ్రీ చత్రపతి సాహు మహారాజ్ అన్నారు. పిత్ర సామ్య కుల మత వ్యవస్థల వల్ల స్త్రీల మీద జరుగుతున్న అమానుశాలని గ్రహించిన సాహూ మొదట తన భార్య లక్ష్మీబాయికి యూరోపియన్ టీచర్ల ద్వారా ఆధునిక విద్యను చెప్పించాడు. సంగీతంలో చిత్రలేఖనంలో ఎంబ్రాయిడరీ లో శిక్షణ ఇప్పించాడు. కొల్హాపూర్ సంస్థానంలో బాలికల కోసం ప్రత్యేకంగా పాఠశాలలు ప్రారంభం చేశారు. ఉన్నత విద్యలోకి బాలికలను ప్రోత్సహించేందుకు ఉపకార వేతనాలు ప్రోత్సాహక బహుమతులు ఏర్పాటు చేశాడు. కొల్లాపూర్ రాజారాం కాలేజీలో బాలికలకు ప్రత్యేక విభాగం ఏర్పరిచారు. వెనుకబడిన ఆడపిల్లలకు ఉచిత భోజన వసతి సదుపాయాలు కల్పించారు. 1919 జూన్ లో బాల్య వివాహాల రద్దు చట్టం వచ్చింది. కులాంతర వర్ణాంతర వివాహాలను చట్టబద్ధం చేస్తూ చట్టం తెచ్చిన కొల్లాపూర్ స్పెషల్ మ్యారేజ్ యాక్ట్ 1918 ప్రకారం ఎందరో యువతీ యువకులు తమకు నచ్చిన భాగస్వామ్యాలను ఎన్నుకున్నారు. విడాకులు మంజూరు చేయడంలో స్త్రీల నిర్ణయానికి ప్రాధాన్యతనిస్తూ 1919 ఆగస్టు రెండున విడాకుల చట్టం మరియు స్పెషల్ మ్యారేజ్ యాక్ట్ అప్పుడు దేశంలో సంచలనాలను సృష్టించాయి. 1920 జనవరి 17న జోగిని దేవదాసి వ్యవస్థను రద్దు చేశారు. ప్రభుత్వం దేవదాసి ఇలా పునరావాసానికి చర్యలు తీసు కున్నారు 1919 జులైలో వ్యభిచార వృత్తిలో ఉన్న స్త్రీలకు పునరావాసాన్ని కల్పించాల్సిందిగా అధికారులను ఆదేశించారు అని అన్నారు. ఆయన ఒక సాధారణ రైతు కుటుంబానికి వెనుకబడిన కులాలకు చెందిన జ్యోతిరావు పూలే సామాజిక ఉద్యమకారుడు కావడంతో ఆశ్చర్యం లేదు. కానీ ఒక రాజు అయిన సాహు మహారాజ్ ఎంత నిబద్ధతతో సామాజిక ఉద్యమాలలో నిర్వహించడం నిజంగా



అరుదైన విశేషం కేవలం మహారాష్ట్రకే కాకుండా దక్షిణ భారతంలో జస్టిస్ పార్టీ ఉద్యమంతో పాటు భారతదేశంలో ప్రభావం చూపిన సాహు మహారాజ్ మే 6 1922 నా మరణించాడు. అతని మరణాంతరం అంతక్రియల సైతం బ్రాహ్మణేతర పురోహితుల చేత జరిగాయి అన్నారు .ఈ కార్యక్రమంలో సామాజిక అధ్యయనం వేదిక ఉపాధ్యక్షులు మోకాళ్ళ వెంకన్న, మండల అధ్యక్షులు చుంచ బాలయ్య, ఎంఆర్సి సిబ్బంది సుధాకర్, సంపత్, దళిత రత్న గ్రహీత బోడ ఎల్లయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చెయ్యాలి

**- వైద్యాధికారి డాక్టర్ సరోజ**

నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి మే 6(నిజం న్యూస్)ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని వైద్యాధికారి డాక్టర్ సరోజ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు అందించవలసిన సేవల గురించి వివరించడం జరిగినది. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరినారు. అనవసరమైన శస్త్రచికిత్సలు చేయకుండా సాధారణ ప్రసవాలు జరిగేటట్లు ప్రోత్సహించాలి అని సూచించారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరినారు. క్యాన్సర్, పాలియాటివ్ కేర్ సర్వేలో గుర్తించిన వారికి సేవలు అందించాలని కోరినారు.ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపినారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని కోరినారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరియు పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించినారు కాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కోరినారు. వైద్యాధికారులు , సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి సిబ్బంది విధుల గురించి తగిన సూచనలు చేయడం జరిగినది. సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని తెలిపినారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నది కాబట్టి ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, అంటువ్యాధులు, వడదెబ్బ గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని, ఎండ దెబ్బకు గురి అయిన వారికి ప్రథమ చికిత్స చేయాలని మరియు ఎలాంటి వ్యాధులకు గురి అయిన వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలని కోరినారు. ఎండాకాలంలో ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో మరియు ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఓ ఆర్ ఎస్ కార్నర్ పెట్టాలని తెలిపినారు.డిప్యూటీ డెమో అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తల ఆరోగ్య కార్యకర్తల సమన్వయతో పనిచేసి మంచి ఫలితాలు రాబట్టాలని ఉన్నతమైన



సేవలందించాలని కోరినారు. సఖి సిబ్బంది వారు అందించు సేవలపై వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో సహకరించి అవసరమైన వారికి సేవలందించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సి హెచ్ ఓ భద్రయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ వసంత ఆరోగ్య పర్యవేక్షకులు ప్రేమలత, సువార్త , సఖి సిబ్బంది స్వప్న కేస్ వర్కర్, శోభారాణి లీగల్ కౌన్సిలర్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోడిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి





ఏటూరునాగారం(ములుగు) మే6 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఆశా డే సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు తాడ్వాయి మండలంలోని కొడిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మాట్లాడుతూ, గ్రామాలలో అవగాహన కార్యక్రమాల ద్వారా ఆశా కార్యకర్తలు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. రక్తపోటు మధుమేహం క్యాన్సర్ లాంటి పరీక్షల ప్రాముఖ్యతను వివరించి నాలుగో విడత స్క్రీనింగ్ పరీక్షలకు ప్రజలు ముందుకు వచ్చేటట్లు చూడాలని, ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందున ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించాలని, దానితోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు పోషకాహార ప్రాముఖ్యతను, సాధారణ ప్రసవాల లాభాలను, తల్లిపాల ప్రాముఖ్యతను ,వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యతలను ప్రజలకు వివరించి ప్రభుత్వ సేవలనువినియోగించుకునేటట్లు చేయుటలో ఆశా కార్యకర్తల ప్రాముఖ్యత ఎంతో ఉందని తెలియజేశారు. జాతీయ టీబి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా, ప్రతి ఆశా కార్యకర్త తమ విధిగా, 10 తెమడ పరీక్షల చొప్పున చేయించాలని, టీబి వ్యాధిగ్రస్తులుగా నిర్ధారణ అయినవారికి , టీబి మందులను అందజేసి, టీబి వ్యాధివ్యాప్తినిఅరికట్టవచ్చునని వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను, ఐ. వి ఫ్లూయిడ్స్ మరియు ఇతర అత్యవసర మందులను అందుబాటులో ఉండేటట్లు చూడాలని వైద్యాధికారికి మరియు సిబ్బందికి సూచించారు . ఈ కార్యక్రమంలో కొడిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్. పవన్ కుమార్ , సూపర్వైజర్స్ పద్మ, బాలు నాయక్, ఆరోగ్య కార్యకర్త సీతారాం నాయక్, ల్యాబ్ టెక్నీషియన్ పండు, ఫార్మసిస్ట్ వెంకట్, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.జిల్లా ప్రధాన ఆస్పత్రి ఆవరణంలో ఉన్న టీ హబ్ పరీక్షల కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు ఆకస్మిక తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణను రికార్డులను పరిశీలించినారు. సమయపాలన పాటించాలని , లేనియెడల సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు ఉంటాయని సిబ్బందికి తెలియజేశారు.

# హెూటళ్లు, అల్పాహార కేంద్రాల్లో పరిశుభ్రత పాటించాలి



### - ఆహార భద్రత ఇంచార్జి అధికారి డా.రామచంద్ర రావు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 06 (నిజం చెపుతాం)మంగళవారం వనపర్తి పట్టణంలోని ఒక ఉడిపి హెూటల్లో ఇడ్లీ లో జెర్రీ శీర్షికన వచ్చిన వార్తకు స్పందించి ఉడిపి హెూటల్ ను తనిఖీ చేశారు. నిబంధన ప్రకారం పరిశుభ్రత లేకపోవడంతో నోటీస్ జారీ చేస్తున్నట్లు తెలిపారు. హెూటళ్లు, అల్పాహార కేంద్రాల్లో పరిశుభ్రత పాటించాలని లేని పక్షంలో లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

# ఇందిరమ్మ నమూనా ఇండ్ల నిర్మాణం ఆపాలి..




### - ఎమ్మార్వో కి వినతి పత్రం ఏదుల మండల కేంద్ర ప్రజలు

ఏదుల మండలం రిపోర్టర్ 06 (నిజం చెపుతాం)ఏదుల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఇదివరకే ఎమ్మార్వో ఆఫీస్ కొనసాగిస్తున్నారు. దీనివల్ల విద్యార్థులకు ఇబ్బందులు ఏర్పడిన మా యొక్క మండల కేంద్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని సహకరిస్తున్నాము.కానీ ఈ పాఠశాల ఆవరణలో ఇందిరమ్మ నమూనా ఇల్లు కట్టుటకు ముగ్గు పోశారు. ఇల్లు కట్టడం వలన విద్యార్థులకు ఆటలు ఆడుకోవడానికి గ్రౌండ్ లేకుండా పోతుంది. దీని వలన పిల్లలు వ్యాయామానికి ఆటలాడుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నది. కావున ఎమ్మార్వో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కావున ఇట్టి నిర్మాణాన్ని ఆపి విద్యార్థుల భవిష్యత్తుకు సహకరించాలని కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి, డాక్టర్ కృపాకర్ రెడ్డి ,మాజీ డిపీటి సర్పంచ్ బాలరాజ్ గౌడ్, కేత్మాల జయ, ప్రకాష్ రామాచారి, వెంకట స్వామి, సాగర్ బాల్ రెడ్డి,

# వడ్లు తీసుకునేటప్పుడు తాలు, గడ్డి లేకుండా కొనుగోలు చేయాలి



### - అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 06 (నిజం చెపుతాం)మంగళవారం కడుకుంట్ల, చిమనగుంటపల్లి వరి కొనుగోలు కేంద్రాలను, మదనపూర్ గోదాము, వెల్టూర్ వద్ద ఆగ్రోస్, దంతనూర్ లక్ష్మీ నరసింహ రైస్ మిల్లులను తనిఖీ చేశారు.వరిలో తాలు లేకుండా చూడాలని, అదేవిధంగా పాత గన్ని బ్యాగులు కాకుండా కొత్త గన్నీ బ్యాగులు వాడుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన వరిని మిల్లులకు త్వరగా తరించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు.అనంతరం అప్పరాల కృష్ణవేణి చక్కెర కర్మాగారంలో గోదాములో వరి ధాన్యం నిల్వ చేయుటకు గల అవకాశాలను పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్ల తో సమావేశం నిర్వహించారు. ప్రతి సెంటర్ కు లారీలు పెట్టాలని, ధాన్యం తరలింపులో లారీల సమస్య లేకుండా చూసుకోవాలని ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. లేకుంటె కాంట్రాక్ట్ లైసెన్స్ ని రద్దు చేస్తాం అని హెచ్చరించారు.



# రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం చేతులెత్తేసిన ముఖ్యమంత్రి

- ఉచిత హామీలు ఎందుకు ప్రకటించారు
- ఉద్యోగులు ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వంపై సమరం
- బిజెపితోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం
- బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 06 (నిజం చెపుతాం)గొంతు కోసినా రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించలేనని చేతులెత్తిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన ఆర్థిక సంక్షోభానికి దారితీస్తుందని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సీనియర్ న్యాయవాది మున్నూరు రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు. 2023 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలు 420 హామీలు ఎందుకు ప్రకటించాడని ఆయన ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలు 66 అబద్ధాల పేరుతో ముఖ్యమంత్రి సీటు కోసం ఇష్టం వచ్చినట్లు అడ్డదిడ్డిగా ఉచిత హామీలు ప్రకటించి ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నన్ను నిలబెట్టి కోసినా ఏమి చేయలేనని చెప్పడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా ప్రజలలో ఉద్యోగ ఉపాధ్యాయులను ముఖ్యంగా రైతుల లో తీవ్ర నిరాశ స్పృహలు ప్రభుత్వం కొలువు దీరిన సంవత్సరం కాలంలోనే వ్యతిరేకత రావడం ఇదే మొదటి ప్రభుత్వంగా ఆయన అభివర్ణించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన వల్ల రాష్ట్రంలో పెట్టుబడులు వివిధ కంపెనీలు ఈ రాష్ట్రానికి వచ్చే పరిస్థితి లేదని ఇతర దేశాలలో పర్యటించిన ముఖ్యమంత్రి కొన్ని లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు ఈ రాష్ట్రానికి వస్తున్నాయని కంపెనీలు ఏర్పాటు చేస్తున్నామని కొన్ని లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పిన విషయం ఏమైందని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ప్రకటన చూస్తే ఈ రాష్ట్రంలో పెట్టుబడులు కాదు కదా తెలంగాణలో ఉన్న ప్రస్తుత కంపెనీలు మూతపడి ఇతర దేశాలకు తరలిపోతాయని ఆయన జోష్యం చెప్పారు. ఈ రాష్ట్రానికి కేవలం ప్రతినెల 18,500 కోట్ల రూపాయలు మాత్రమే ఆదాయం వస్తుందని ఇందులో ప్రభుత్వ ఉద్యోగ జీతాలు గత ప్రభుత్వ చేసిన అప్పులకు వడ్డీ చెల్లించడం వరకు మాత్రమే విధులు సరిపోతున్నాయని ఈ విషయం ముఖ్యమంత్రికి ఎన్నికల ముందు ఎందుకు తెలవలేదని గతంలో ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రం అప్పులలో ఉందని స్పష్టంగా బహిరంగంగా చెప్పినప్పటికీ ఎన్నికల్లో ఎందుకు అమలు కానీ హామీలు చేతకాని పథకాలను ప్రవేశపెడుతున్నట్లు ప్రజలను మోసం చేశాడని ఆయన ప్రశ్నించారు.




# ప్రతి రైతు రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 06 (నిజం చెపుతాం)మంగళవారం గోపాలపేట మండలంలోని మున్ననూర్ తాడిపర్తి గ్రామాల్లో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులను కలెక్టర్ తనిఖీ చేశారు.భూ సమస్య ఉన్న ప్రతి ఒక్కరూ రెవెన్యూ శాఖను సద్వినియోగం చేసుకునే విధంగా గ్రామాల్లో ప్రజలను అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు. రెవెన్యూ సదస్సు నిర్వహించనున్న గ్రామంలో దరఖాస్తులను ఒకరోజు ముందుగానే పంచడం అదేవిధంగా టాంటాం చేయించడం వంటివి చేయాలన్నారు.భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.నేడు మండలంలోని మున్ననూర్ గ్రామంలో 35 దరఖాస్తులు, తాడిపర్తి గ్రామం నుండి 36 వెరసి ఈ రోజు 71




దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. దరఖాస్తులను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించే ప్రయత్నం చేయాలని, సక్సెషన్ కు సంబంధించి వెంటనే నోటీస్ లు జారీ చెయ్యాలని సూచించారు.ఆర్డీవో సుబ్రహ్మణ్యం, గోపాల్పేట తహసిల్దార్




పాండు, తహసిల్దార్ రాజు, డి. సెక్షన్ సూపరింటెండెంట్ మదన్, డిటి తిలక్ రెడ్డి ఇతర రెవెన్యూ సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు

# వరి కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని మిల్లులకు పంపేందుకు చర్యలు

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 06 (నిజం చెపుతాం)మంగళవారం సాయంత్రం తాడిపర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో రైతులతో కలెక్టర్ మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రానికి రెండు లారీలు కేటాయిస్తున్నామని, ఇక్కడ ఉన్న వడ్లు త్వరితగతిన కొనుగోలు చేసి మిల్లులకు పంపేవిధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వడ్లను పరిశీలించిన కలెక్టర్ వడ్లలో గడ్డి ఎక్కువగా ఉండటాన్ని గమనించారు. తాలు, గడ్డి ఉండటం వల్ల మిల్లు వద్ద తరుగు అని ఇబ్బంది పెడతారని, బాగా తూర్పు పట్టి ఇస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు.అనంతరం తాడిపర్తి గ్రామంలోని ఒకటవ నెంబర్ చౌక ధర దుకాణాన్ని తనిఖీ చేశారు. వచ్చిన బియ్యం, ఇప్పటి



వరకు పంపిణీ చేసిన బియ్యం, ప్రస్తుతం ఉన్న నిల్వలను ఆన్లైన్ రిపోర్టు ద్వారా పరిశీలించారు. లబ్ధిదారులకు వచ్చిన బియ్యాన్ని ఎప్పటికప్పుడు పంపిణీ చేయాలని, రికార్డులు సరిగ్గా



నిర్వహించాలని ఆదేశించారు.సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసీల్దార్ పాండు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# "చేరువ" ప్రజలతో సత్సంబంధాలు మెరుగుపరిచే దిశగా కొత్త అడుగు...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో (రామరాజు)మే 6:ప్రజలతో పోలీసులకు సంబంధాలు బలోపేతం చేయడం, క్షేత్రస్థాయిలో పోలీసుల సేవలు పనితీరు పై తెలుసుకోవడం కోసం ఈ "చేరువ" అనే కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమం ప్రజల భద్రతతో పాటు పోలీసుల సేవా దృక్పథాన్ని మెరుగుపర్చడం, పోలీస్%-%ప్రజల మధ్య దూరాన్ని తగ్గించడమే లక్ష్యంగా సాగింది. "చేరువ" కార్యక్రమం జిల్లా పోలీస్ కార్యాలయం సమావేశం మందిరంలో ది గోదావరి ఛాంబర్ ఆఫ్ కామర్స్, కాకినాడ మరియు వివిధ వ్యాపార, వర్తక సంఘాల అసోసియేషన్ సభ్యులతో జరిగింది.ఈ సమావేశంలో వారికి ఉన్న ఇబ్బందులను, సూచనలను తెలియజేశారు.ట్రాఫిక్ సమస్యలు, ఫేక్ కాల్స్, యూట్యూబ్ బెదిరింపులు, ద్విచక్ర వాహనాలు, సెల్‌ఫోన్ దొంగతనాలు, నకిలీ వ్యాపారాలపై వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వివిధ అసోసియేషన్ల సభ్యులు జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు.షాపులు, హెూటల్స్ మరియు మాల్స్ పని సమయాలు, సండే మార్కెట్ వంటి అంశాలపై పలు సూచనలు చేశారు.జిల్లా ఎస్పీ తెలిపిన సమస్యలకు పరిష్కార మార్గాలు తెలుపుతూ మాట్లాడారు.ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో భాగంగా, ఎగుమతి, దిగుమతి సమయాలను ప్రజలకి అసౌకర్యం కలగకుండా చూసేలా సూచనలు చేశారు.కాకినాడ ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి 24 కొత్త ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధమైందని ఎస్పీ పేర్కొన్నారు.షాపుల వద్ద సీసీటీవీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, కొన్ని కెమెరాలు రోడ్ ను కవర్ చేసేలా ఏర్పాటు చేయాలని సూచించారు.సెల్ ఫోన్ దొంగతనాలకు చాట్ బాట్ నెంబర్. 94906 17852 వాట్సప్ ద్వారా కంప్లైంట్ చేయాలని తెలిపారు.టూరిస్టులకు సౌలభ్యం కలిగేలా హెూటల్స్, మాల్స్ తెరిచి ఉంచే సమయాన్ని రాత్రి 11 గంటల వరకు పొడిగించాలన్న విజ్ఞప్తిని కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని తెలిపారు.సైబర్ మోసాలపై జిల్లా ఎస్పీ సూచనలుడిజిటల్ అరెస్టు అనే పదానికి మోసపోవద్దు, సోషల్ మీడియా ఆధారంగా లక్ష్యంగా చేసే మోసాలు, ఫేక్ వీడియో కాల్స్, డ్రగ్స్ పార్సెల్ / కస్టమ్స్ మోసాలు వాటితో అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలపై ఫిర్యాదు చేయడం వాయిదా వేస్తే డబ్బులు తిరిగి రావడం కష్టమని తెలిపారు.ఎవరైనా సైబర్ మోసానికి గురైతే




వెంటనే ఆలస్యం చేయకుండా 1930 (నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్) కు కాల్ చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ పరిపాలన భాస్కరరావు అదనపు ఎస్పీ ఆర్ ఎస్ శ్రీనివాసరావు, ఛాంబర్ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పెద్ది రత్నజీ,గ్రంధి బాబ్జి వివిధ వ్యాపార వర్తక సంఘాల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# 2 నెలల బకాయి జీతాలు ఇప్పించండి....

### - జిజిహెచ్ సూపరింటెండెంట్ కు శానిటేషన్ వర్కర్స్ వినతి

కాకినాడజిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో (రామరాజు )మే 6:- కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి శానిటేషన్ వర్కర్స్ బకాయి ఉన్న 2 నెలల జీతాలు ఇప్పించాలని మంగళవారం మధ్యాహ్నం జి జి హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ విఠల్ కు సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సిఐటియు నగర నాయకులు పలివెల వీరబాబు, శానిటేషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సిహెచ్. విజయకుమార్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో 20వ తేదీ దాటిన తర్వాతనే జీతాలు చెల్లించడం పరిపాటిగా మారిపోయిందన్నారు. 2024 మే నెలలో కాంట్రాక్ట్ గడువు ముగిసినా జీతాలు పెంచకుండా పాత కాంట్రాక్ట్ నే కొనసాగిస్తూ వస్తున్నారని తెలిపారు. దీనివల్ల కార్మికులు నష్టపోవడం జరుగుతుందన్నారు. సకాలంలో జీతాలు చెల్లించక పోవడం వల్ల కార్మికులు అప్పుల పాలు అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సూపరిండెండెంట్ వారు జోక్యం చేసుకొని బకాయి ఉన్న రెండు నెలల జీతాలు తక్షణమే కార్మికుల ఖాతాలకు చెల్లించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై సూపరింటెండెంట్ డాక్టర్ విఠల్ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జె.



శేషు, జె. లక్ష్మీప్రియ, ఆర్. రమేష్, ఎస్.వాసు, బి. శ్రీకాంత్, కృష్ణ వేణి, సిహెచ్. పుష్ప, ఎం. కుమారి, రమణమ్మ, ముత్యాల రవి, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బీచ్ లో చెత్త ప్లాస్టిక్ జనసేన నాయకులు రూరల్ మ్మెల్యే పరిశుభరం చేయేచ్చారు...

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో (రామరాజు)మే 6:కాకినాడ రూరల్ మండలం సూర్యారావు పేట ఎన్టీఆర్ బీచ్ ను రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ , కూటమి నాయకులు, జనసేన శ్రేణులు, స్వచ్ఛంధ సంస్థల సభ్యులు, పారిశుధ్య కార్మికులతో కలిసి పరిశుభ్రం చేశారు. బీచ్ లో పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ మూడు రోజులు పాటు బీచ్ లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించిన నేపద్యంలో బీచ్ లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి తిరిగి పరిశుభ్రమైన బీచ్ ను ప్రజలకు అందుబాటులో ఉంచాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్ లో కాకినాడ బీచ్ ను మరింత సుందరీకరణ చేసి అభివృధి చేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో స్థానికులు, జనసేన నాయకులు, కూటమి నాయకులు, వీరమహిళలు పాల్గొన్నారు



# ఉచిత సమ్మర్ క్యాంపును సందర్శించిన ఆర్ జెడి జి. నాగమణి...

కాకినాడ జిల్లా కరప మండలం నాడాకుదురు నిజం బ్యూరో (రామరాజు)మే 6:- కాకినాడ రూరల్ కరప మండలం నడకుదురు గ్రామంలో గల 5 నుంచి 15 సంవత్సరం లోపు ప్రభుత్వ ప్రైవేట్ బడులలో చదువుచున్న విద్యార్థులకు ఉచిత సమ్మర్ క్యాంపును నిర్వహిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాకాడ వెంకటరమణ చిన్న మాస్టర్ పేర్కొన్నారు. పాఠశాల సంయుక్త సంచాలకులు ఆర్ జె డి జి నాగమణి, ఈరోజు సమ్మర్ క్యాంపు ను విజిట్ చేశారని, ఇప్పటివరకు 83 మంది విద్యార్థులకు సమ్మర్ క్యాంపుని సద్వినియోగం చేసుకున్నారని హెచ్ఎం తెలియజేశారు. ఆర్ జెడి నాగమణి మాట్లాడుతూ ఇటువంటి సమ్మర్ క్యాంపులు ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తుండడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఇటువంటి సమ్మర్ క్యాంపుల వలన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ అవ్వడానికి ఆకర్షితులవుతారని, తల్లితండ్రులు అందరూ ప్రభుత్వం ఇచ్చే వివిధ పథకాలు, ప్రయోజనాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో జాయిన్ చేయాలని ఆమె కోరారు. పిల్లి గోవిందరాజులు స్టేట్ అవార్డు మాస్టర్ పెప్పెట్ షో చేసి విద్యార్థులను తల్లిదండ్రులను ఆలోచింపచేసేలా, ఆనందపరిచారు. ఎంఈఓ 2 పి సత్యనారాయణ తల్లిదండ్రులను నాణ్యమైన విద్యను అందించే మాపై బాధ్యత ఉందని భరోసా ఇచ్చారు. విజయలక్ష్మి



టీచర్ డ్రాయింగ్,ఆర్ట్, టీచర్లు, సీఆర్పీలు వారు విద్యార్థులచే తయారు చేయించిన వివిధ ఆర్ట్ క్రాఫ్ట్ బొమ్మలను ప్రదర్శించారు. అనంతరం సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా30 మంది బాలికలకు వాకాడ వెంకటరమణ( చిన్న మాస్టర్) తన సొంత డబ్బులతో కట్టిన పథకం పాస్ బుక్ లను ఆర్ జెడి నాగమణి చేతుల మీదగా అందజేశారు. సామాజిక సేవలో ముందున్న వాకాడ వెంకట రమణ మాస్టారును ఆర్జెడి నాగమణి ప్రసంసించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మెందు గోవిందరాజు, ఎస్ఎంసి చైర్మన్, పి ఆర్ టి యు పోలినాటి నాగేశ్వరరావు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాలి


పిఠాపురం కాంసెన్సీ (నిజం చెబుతాం) రిపోర్టర్ మే 6నష్టపోయిన రైతుల్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని పిఠాపురం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ వంగా గీత డిమాండ్ చేశారుగడిచిన 5 ,6 రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు వల్ల రైతులు చాలా నష్టపోయారని పండిన పంటకు సరైన గిట్టుబాటు ధర కూడా రావట్లేదని గత ప్రభుత్వ హయంలో పండించిన పంట తడిధాన్యానికి 1600 రూపాయలు పొడి ధాన్యానికి 2200 వరకు ఇచ్చేవారని ఈ ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎక్కడ చూసినా 1200 లేదా1250 మించి ఉండట్లేదని దీనివల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆమె వివరించారు వరి పంటనే కాకుండా పండ్లు పప్పు దినుసులు అనేక రకాలైన పంటలు పండించిన రైతులు పెద్ద సంఖ్యలో నష్టపోయారని ఇప్పుడు జరిగిన నష్టాన్ని ప్రభుత్వమే భరించి




రైతులని అన్ని విధాలు ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు

# చౌడవరం శివారులో విషాదం - ప్రేమ జంట ఆత్మహత్యయత్నం, యువకుడు గల్లంతు

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్)మే:06 ఎడ్లపాడు మండల పరిధిలోని చౌడవరం శివారులో ఉన్న కొండ క్వారీలో విషాద ఘటన చోటు చేసుకుంది. ప్రేమ జంట అర్ధరాత్రి క్వారీ వద్దకు వెళ్లి ఆత్మహత్యకు యత్నించిన ఘటన కలకలం రేపుతోందిసోమవారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో ఒక యువకుడు, యువతి కలిసి క్వారీ ప్రాంతానికి వెళ్లారు. అర్ధరాత్రి తర్వాత యువతి తిరిగివచ్చినప్పటికీ యువకుడు కనిపించకపోవడంతో అనుమానాలు నెలకొన్నాయి. అనంతరం యువతి చేసిన ప్రకటన ప్రకారం, యువకుడు క్వారీ కుంటలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నట్టు సమాచారం.తాను కూడా దూకినప్పటికీ స్థానికులు గమనించి కాపాడారని యువతి చెప్పింది. అందిన సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గజ ఈతగాళ్ల సహాయంతో యువకుడి కోసం గాలింపు చర్యలు ప్రారంభించారు.యువకుడు స్థానిక ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సరం చదువుతున్నట్లు గుర్తించగా,



యువతి సమీపంలోని ఒక స్పిన్నింగ్ మిల్లులో పని చేస్తున్నట్టు తెలుస్తోంది. కొంతకాలంగా వీరిద్దరూ ప్రేమించుకుంటున్నట్లు సమాచారం.

# పాకిస్తాన్ జాతీయులు వెంటనే భారతదేశం విడిచిపోవాలి

**- అక్రమంగా ఉన్న పాకిస్తాన్, జాతీయులపై కార్డన్ సెర్చ్ నిర్వహించాలి.**

పెద్దపల్లి ప్రతినిధి మే 06 భారతదేశంలో ఉన్న పాకిస్తాన్ జాతీయులు వెంటనే భారతదేశం నుండి వెళ్ళిపోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి అసెంబ్లీ ఇన్చార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు బిజెపి పట్టణ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ కి మరియు పెద్దపల్లి రెవెన్యూ అధికారికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం బిజెపి పట్టణ అధ్యక్షులు పేంజర్ల రాకేష్ మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ మాట్లాడుతూగత నెలలో కాశ్మీర్ లోని పాహల్గామ్ లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు కేవలం హిందువులను మాత్రమే టార్గెట్ చేసి జరిపిన మరణకాండ నేపథ్యంలో భద్రతా కారణాల వల్ల భారత దేశ ప్రభుత్వం పాకిస్తాన్ జాతీయులకు అన్నిరకాల వీసాలను రద్దు చేసింది మరియు వారిని భారతదేశం నుండి వెళ్ళిపోవాలని కోరింది. ఈ నిర్ణయం 2025 ఏప్రిల్ 27 నుండి అమలులోకి వచ్చింది. పర్యాటక వీసా, వ్యాపార వీసా మరియు ఇతర అన్ని రకాల వీసాలను భారత ప్రభుత్వం రద్దు చేయడం జరిగింది.ఈ విసాలతో ఉన్న వారందరినీ వెళ్ళిపోవాలని హెచ్చరించడం జరిగిందిభారతదేశంలో ఉన్న పాకిస్తాన్ జాతీయులకు ఇచ్చిన గడువు ముగిసినది కావున భారతదేశం నుండి వెళ్ళిపోవలసి ఉ ఒటుంది, ఒకవేళ మన తెలంగాణ ప్రాంత వ్యాప్తంగా,అలాగే మన పెద్దపల్లి ప్రాంతంలో ఎవరైనా పాకిస్థాన్ పౌరులు అనధికారికంగా

# క్రిటికల్ కేర్ కొరకు స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే,కలెక్టర్, ఎస్పీ





చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మే:06 నరసరావుపేట మండలం లింగంగుంట్ల అగ్రహారం ప్రభుత్వ వైద్యశాల వద్ద క్రిటికల్ కేర్ బ్లాక్ కొరకు స్థలాన్ని నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావులతో కలిసి పరిశీలించారు రాష్ట్ర ప్రభుత్వం క్రిటికల్ కేర్ బ్లాక్ కొరకు 38/-కోట్ల రూపాయలను మంజూరు చేసారని శంకుస్థాపన చేసి క్రిటికల్ కేర్ పనులను ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు ఈ యొక్క క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మించడం వల్ల జిల్లా ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర సేవలు అందించడానికి ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# నిషేదిత మావోయిస్టు పార్టీకి చెందిన (14) మంది సభ్యులు జిల్లా ఎస్పీ ఎదుట లొంగుబాటు...






చర్ల మే 6( నిజం చెపుతాం) 06-05-2025 తేదీన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన (14) మంది సభ్యులు జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోవడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు మరియు 81 బిఎన్ %డ% 141 బిఎన్ సిఆర్పిఎఫ్ అధికారులు ఆదివాసీ ప్రజల అబివృద్ధి, సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న కార్యక్రమాలు మరియు "ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకుని, నక్సలిజాన్ని విడిచిపెట్టి ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న (14) మంది మావోయిస్టు సభ్యులు (ముగ్గురు మహిళా సభ్యులు) ఏసిఎం- 02, పార్టీ మెంబర్స్ -04, మిలిషియా మెంబర్స్ -03, కేఏఎంఎస్ మెంబర్స్ -01, విసిఎం -04 ఎస్పీ ముందు లొంగి పోవడం జరిగింది తెలుగాణ ప్రభుత్వం మరియు తెలంగాణ పోలీసు లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు అందిస్తున్న పునరావాసా సాకర్యాలకు ఆకర్షితులై వివిద క్యాడర్లలో ఉన్నవారు తమ ఆయుధాలను విడిచిపెట్టి పోలీసుల ఎదుట లొంగిపోవడం జరుగుతుంది. లొంగిపోయిన అనంతరం వారికి చెందాల్సిన ప్రతిఫలాలను కూడా తక్షణమే అందేలా తెలంగాణ ప్రభుత్వం తరపున పోలీస్ కృషి చేస్తున్న విషయాన్ని గ్రహించి ఇక్కడ లొంగిపోవడం జరుగుతుంది. తెలంగాణ ప్రభుత్వం అందించే సౌకర్యాలను పొందుతూ తమ కుటుంబ సభ్యులతో కలిసి లొంగిపోయిన వారు ప్రశాంత జీవనాన్ని గడుపుతున్నారు. ఈ సంవత్సరం జనవరి-2025 నుండి ఇప్పటివరకు నిషేదిత మావోయిస్టు పార్టీలో వివిధ క్యాడర్లలో పనిచేసి 227 మంది మావోయిస్టు సభ్యులు వివిధ హెూదాలలో కొత్తగూడెం పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది, అనగా డివి సీఎం -01, ఏసీఎం -11, పీఎం -27, మిస్ మెంబర్స్ -76, ఆర్పిసి కమిటస్ మెంబెర్స్ 26, డిఏకేయం / కెఎంఎస్ -41, సి ఎన్ ఎమ్ మెంబర్స్ -27. జి ఆర్ డి -18.గత కొంతకాలంగా నిషేదిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ ఆదివాసి ప్రజలలో ఆదరణ, నమ్మకం కోల్పోయి కాలం చెల్లిన సిద్ధాంతాలతో పాటుగా, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటూ, ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి అమాయకపు ఆదివాసీ ప్రజలు జీవనం సాగించడానికి నిత్యం సంచరించే ప్రదేశాలలో మందుపాతరలను అమర్చుతూ వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. మావోయిస్టు పార్టీ నాయకుల దుశ్చర్యాలతో ఆదివాసీ ప్రజలు భయభ్రాంతులకు గురవుతు ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది అమాయక ఆదివాసీలను పోలీసు ఇన్ఫార్మర్లు పేరుతో చంపడం మరియు హింసించడం జరుగుతున్నది.మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న సభ్యులు స్వచ్ఛందంగా పోలీసుల ఎదుట లొంగిపోయి వారి కుటుంబ సభ్యులతో ప్రశాంత జీవితం గడపాలని కొత్తగూడెం పోలీసు తరుపున విజ్ఞప్తి చేస్తున్నాం. లొంగిపోవాలనుకుని మావోయిస్ట్ సభ్యులు తమ దగ్గరలో గల పోలీస్ స్టేషన్లో లేదా జిల్లా ఉన్నతాధికారుల వద్ద గానీ సంప్రదించోచ్చని విజ్ఞప్తి చేస్తున్నాము. లొంగిపోయిన మావోయిస్ట్ సమ్యలకు పునరావాసం మరియు జీవనోపాధి కల్పించడం కోసం తెలంగాణ ప్రభుత్వం తరుపున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ కృషి చేస్తుంది లొంగిపోయిన సభ్యుల వివరాలు 1)సోది బుద్ర 2)కలమా ఇడిమా3)పాదం నాందే4)మాధయ్ జోగా5)కుంజం కోన6)లేఖం సూక్తం7)పొడియం హీదామా8)మడివి మంగ9)కడితి నాందే10)కుర్సం సమ్మయ్య11)మడివి కామ12) నుపో లాకెమా 13)పొడియం జోగా14)మడివి సహదేవ్

# అర్హులనే ఇందిరమ్మ లబ్ధిదారులుగా గుర్తించాలి

**- గృహనిర్మాణ శాఖ అధికారులుతో కలెక్టర్ సమీక్ష**

మే 6 జగిత్యాల పట్టణం ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అర్హులనే గుర్తించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు.జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించగా కలెక్టర్ పాల్గొన్నారు.జిల్లాలోని చొప్పదండి, వేములవాడ, కోరుట్ల నియోజకవర్గంలో గల మండలాల్లోని గ్రామాల వారిగా ఇందిరమ్మ గృహంలో అర్హత కలిగిన దరఖాస్తుదారులను గృహాల మంజూరి గురించి వెరిఫికేషన్ త్వరగా ఎంపిక చేయుటకు నియోజకవర్గ ప్రత్యేక అధికారులను, మండల అధికారులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు సూచించిన అర్హులైన దరఖాస్తులు దారులను విచారించవలసిందిగా ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి అనర్హులకు తావు లేకుండా గుర్తించి ప్రతిపాదనలు పంపించాలని



తెలిపారు.ఈ కార్యక్రమంలో మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, కోరుట్ల ఆర్డిఓ జివాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ డైరెక్టర్, హౌసింగ్ డి ఇ ఇ, మండల విచారణ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోఫల్టీ ఘటనలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

బయ్యారం: మే. 06.(నిజం చెపుతాం)ఒడ్డుగూడెం గ్రామం చెందిన తాటి ముత్తయ్య మరి కొంతమంది కలిసి ఆటోలో బొడ్రాయి ప్రతిష్ఠ కొరకు మేక ను కొనడం కోసం మహబూబాబాద్ వెళు తుండగా బయ్యారం మండలంలోని కొత్తపేట గ్రామ సమీపంలో ఆటో పల్టీ కొట్టడంతో తాటి ముత్తయ్యకు, ఇద్దరు ముగ్గురు వ్యక్తులకు బలంగా దెబ్బలు



తగలగా తాటి ముత్తయ్య ను ఖమ్మం మమత హాస్పిటల్ చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ మంగళవారం నాడు చనిపోయాడని మృతుని భార్య తాటి అంజమ్మ తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్ చుంచు సురేష్ పై బయ్యారం ఎస్ఐ కే.తిరుపతి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతుడికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.